ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
సోమవారం 10, ఏప్రిల్ 2023 16 పేజీలు




16లో...

## భద్రాద్రికి పోటెత్తిన భక్తజనం

-కన్నులపండువగా రామయ్య కళ్యాణం

### రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 33
సహర్
ఉ॥ 04 : 39



## ప్రజలకు ఏం చేశావని..
# మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలి



కొత్తగూడెం, ఏప్రిల్ 9 - ప్రభాతవార్త: తొమ్మిదేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్నీ అమలు చేయని ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మూడోసారి ప్రజలు ముఖ్యమంత్రిని ఎలా చేస్తారని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరిగిన ఆత్మీయ సమ్మేళన సభలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి పాల్గొన్నారు. దళితులకు మూడెకరాల భూమినిచ్చావా, దళితుడిని ముఖ్యమంత్రిని చేశావా,

2లో..

- ఇచ్చిన ఒక్క హామీనైనా నిలబెట్టుకున్నావా..
- స్కాంలు, లీకులు చూసి ప్రజలు మీకు ఓటెయ్యాలా..
- హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కావడం కలే..
- రాజకీయ వేధింపులకు మూల్యం తప్పదు
- గూడెం ఆత్మీయ సమ్మేళన సభలో పొంగులేటి
- కావలి కుక్కగా ఉంటానని రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు : జూపల్లి







## రామయ్య భక్తులకు..
# శుభవార్త!

భక్తుల సౌకర్యార్థం అందుబాటులోకి రానున్న మరిన్ని రామయ్య సేవలు



భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 16వ తేదీ నుండి మరిన్ని రామయ్య సేవలో అందుబాటులోకి రానున్నాయి. దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు ఈ సేవలు నిర్వహించనున్నట్లు దేవస్థాన సహాయ కార్య నిర్వహణాధికారి ఏ.శ్రావణ్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

శ్రీస్వామి వారి దర్శనానంతరం బేడా మండపంలో వేదాశీర్వచనం ఒకరికి లేదా దంపతులకు నిర్వహించబడునని, భక్తులకు స్లాట్లు ఉదయం 9.30,10,10.30,11 గంటలకు అందుబాటులలో ఉండబడునని దేవస్థాన సహాయ కార్య నిర్వహణాధికారి ఏ.శ్రావణ్‌కుమార్ తెలిపారు. అదేవిధంగా భక్తులకు కండువా, జాకెట్ పీసు, 100 గ్రాముల చిన్నలడ్డూల అందించనున్నట్లు తెలిపారు. ఈ టిక్కెటు విలువ రూ.500లుగా నిర్ణయించారు. అదేవిధంగా శ్రీస్వామి వారికి తులసీ మాల అలంకరణ (ప్రతి శనివారం)


16లో...

## అటవీ అనుమతులు లేక అడ్డంకులు

-మూడు కిలోమీటర్ల మేర నిలిచిపోయిన రోడ్డు విస్తరణ పనులు


16లో...

## సింగరేణిని ప్రాణాలు ఫణంగా పెట్టి కాపాడుకుంటాం

-బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నాయకులు నామా నాగేశ్వరరావు

## ఈనెల 17 నుండి విద్యుత్ ఉద్యోగుల సమ్మె

సబ్ డివిజన్ జెఏసీ నాయకులు



8లో...



## ప్రజలకు ఏం చేశావని మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఇంటికో ఉద్యోగం ఇచ్చావా, ఏం ఇచ్చావని మూడోసారి ముఖ్యమంత్రిని అవుతానని కలలు కంటున్నావని పొంగులేటి ప్రశ్నించారు. తెరాస నుంచి బీఆర్ఎస్‌గా మారడం అంటే మళ్లీ మీరు 1 నుంచి ప్రారంభం అవ్వడమేనని హ్యాట్రిక్ ముఖ్యమంత్రి అన్నది కేసీఆర్ కలేనని అన్నారు. పేపర్ల లీక్ చేశారని మీకు ఓట్లేయ్యాలా అని ఆయన ప్రశ్నించారు. అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన నిరుద్యోగ భృతి హామీని కూడా నిలబెట్టుకోలేని ముఖ్యమంత్రికి ఓటు అడిగే మొహం ఎలా ఉంటుందని ఆయన నిలదీశారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి, లక్షలు కోట్లు మీ ఖాతాల్లో జమచేసుకున్నందుకు ప్రజలు మీకు ఓట్లు వేయాలా అని ఆయన నిలదీశారు. పేద విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడి ఉద్యోగాల కోసం కోచింగ్ సెంటర్లకు వెళ్లి చదువుకుంటే ప్రశ్నా పేపర్లను మంత్రులు, పీఏలు లీక్ చేసినందుకు నిరుద్యోగ యువకులు మీకు ఓటేయాలా అంటూ ప్రశ్నించారు. పేపర్ లీకులకు ప్రభుత్వమే బాధ్యత వహించి పరీక్షలు రద్దు చేసినందుకు గాను ప్రతీ అభ్యర్థికి రూ.లక్ష ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్టీ, మైనార్టీ రిజర్వేషన్లపై కేంద్రానికి లేఖ రాసి చేతులు దులుపుకుంటే సరిపోదని బిడ్డను రక్షించేందుకు కోట్లు పెట్టి సుప్రీంకోర్టులో లాయర్‌ను పెట్టిన మీరు రిజర్వేషన్ కోసం కొట్లాడేందుకు లాయర్‌ను ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని చెప్తూ అందరినీ నట్టేటా ముంచారని, నామమాత్రంగా ఇళ్లు మంజూరు చేస్తూ లక్షల మంది లబ్దిదారులు ఉంటే వందల్లోనే ఇళ్లను నిర్మించి ఇవ్వడం వల్ల అసలైన అర్హులకు ఇళ్లు అందడం లేదన్నారు. అనర్హులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులకే డబుల్ ఇళ్లు వస్తున్నాయని, పేదవాడు, పూరి గుడిసెల్లో ఉండే వారు మరింతగా దుర్భర జీవనాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోడు పట్టాలు ఇస్తామని చెప్తూ నాన్చుతున్నారని పట్టాల కోసం ఎదురుచూసి చూసి గిరిజన రైతులు విసుగు చెంది ప్రభుత్వంపై తిరుగుబాటుకు సిద్ధమవుతున్నారని హెచ్చరించారు. పార్టీ నుండి తాను బయటికి వచ్చిన తరువాత తనపై రాజకీయ ఒత్తిళ్లు బాగా పెరిగాయని, అయినా తాను ఆగలేదని, కానీ కొందరు నాయకులు తన వెంట నడుద్దామని వస్తే వారిపై కూడా రాజకీయంగా చాలా ఒత్తిళ్లు తెస్తున్నారని అన్నారు. పొద్దుపోయాక ఏ గూటి పక్షి ఆ గూటికి చేరినట్లు అందరూ శ్రీనన్న గూటికే చేరతారని అన్నారు. ఓ మహిళా ఎమ్మెల్యేతో పాటు ఆమె భర్త ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని విద్యానగర్‌లో 137 సర్వే నంబర్‌లో ఒక జీవో అడ్డం పెట్టుకొని ఇళ్లు కూలుస్తామంటూ బెదిరిస్తున్నారని ఆ జీఓ నాలుక గీరుకోవడానికి కూడా పనికి రాదని ఎద్దేవా చేశారు. తనను నమ్ముకున్న వాళ్ల జోలికి వస్తే ఖబడ్దార్ అంటూ హెచ్చరించిన ఆయన నడిరోడ్డుపై కూర్చుని అక్రమాలను అడ్డుకుంటానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, మువ్వా విజయకుమార్, బేబీ స్వర్ణకుమారి, విజయాబాయి,



తెల్లం వెంకట్రావు, పిడమర్తి రవి, కోట రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

**– తెలంగాణను కేసీఆర్ తాకట్టు పెట్టాడు :జూపల్లి కృష్ణారావు**

ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి భారీ సంఖ్యలో పొంగులేటి అభిమానులు హాజరయ్యారు. ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. ఆత్మీయ సమ్మేళనం వేదికగా సీఎం కేసీఆర్‌పై విమర్శలు వర్షం కురిపించారు. ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ... ఎందరో అమరుల ప్రాణ త్యాగాల ఫలితంగా వచ్చిన తెలంగాణను తాకట్టు పెట్టే పరిస్థితి తీసుకొచ్చారని అన్నారు. తెలంగాణ వస్తే కావలి కుక్కలా ఉంటానని, దళితుడిని సీఎంని చేస్తానని అప్పుల తెలంగాణగా చేశారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకోవడానికి బయల్దేరారని అన్నారు. పొంగులేటి వెంట రావడానికి సిద్ధపడ్డ సర్పంచ్‌లను ప్రజా ప్రతినిధులను నిధులు ఇవ్వమంటూ బెదిరింపులకు పాల్పడటం హేయమైన చర్యని అన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజాస్వామ్యం అణిచి వేయబడుతుందని, అందుకే పొంగులేటితో చేతులు కలిపానని అన్నారు. కేసీఆర్ తెలంగాణను దోచుకుంటున్న దుర్మార్గుడు అని, కొత్తగూడెం వేదికగా కేసీఆర్ పతనం మొదలైందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే అమరులకు 10 లక్షల రూపాయలు, ఇంటికో ఉద్యోగం అన్నావు కదా ఎంతమందికి ఇచ్చావు అని నిలదీశారు. ధనిక రాష్ట్రాన్ని సుమారు రూ.5 కోట్ల రూపాయల అప్పులపాలు చేసిన నువ్వు మూడోసారి సీఎం కేసీఆర్ అవుదామని కలలు కంటున్నావని, అది సాధ్యం కాదని అన్నారు. రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ అన్నావు, దళిత బంధు పేరిట దళితులను మోసం చేస్తున్నావు, దళితులకు మూడు ఎకరాల భూమి అన్నారు ఎంత మందికి ఇచ్చావని ప్రశ్నించారు. కేసీఆర్ పతనానికి రాష్ట్రం మొత్తం ఎదురుచూస్తుందని, కొత్తగూడెం వేదికగా తిరుగుబాటు మొదలైందని హెచ్చరించారు. ఈ సందర్భంగా పొంగులేటి అభిమానులు ఆయనను గజమాలతో సన్మానించారు. వేలాదిగా అభిమానులు తరలి రావడంతో స్టేడియం గ్రౌండ్ మొత్తం నిండిపోయి జనసంద్రంగా మారింది. జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, పొంగులేటి అభిమానులు పాల్గొన్నారు.

## రామయ్య భక్తులకు శుభవార్త !

(మొదటి పేజీ తరువాయి..)

దంపతులకు లేదా ఒకరికి ఉదయం 7 గంటలను నిర్వహించబడునని, ఈ టిక్కెట్లు విలువ రూ.1000లుగా నిర్ణయించినట్లు, అదేవిధంగా కండువా, జాకెట్ పీసు, 100 గ్రాముల చిన్నలడ్డూలు 2 బహూకరించనున్నట్లు తెలిపారు. శ్రీస్వామి వారి నిత్యసర్వకైంకర్య సేవ (ఉదయాస్తమాన సేవ) (ప్రతిరోజు) అనగా ఆ రోజు జరుగు అన్ని సేవలలో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా దంపతులు అనుమతించబడునని, ఆయా సేవలకు వ్వే సదుపాయాలు అన్ని వర్తించును తెలిపారు. ధృవమూర్తుల అభిషేకం టిక్కెట్లు అదికంగా ఉండు అవకాశం ఉన్నందున, ఆదివారం (10) టిక్కెట్లకు మించకుండా జారీ చేయబడునని తెలియజేశారు. ఈ టిక్కెట్టు ధర రూ.5వేలు అని, శ్రీస్వామి వారి సేవలు సుప్రభాతం, అభిషేకం, అంతరాలయ అర్చన, శ్రీలక్ష్మీతాయారు అమ్మవారి అర్చన, శ్రీ ఆంజనేయ స్వామి వారి అర్చన, నిత్యకళ్యాణం, వేదాశీర్వచనం, సచిత్ర రామాయణ పుస్తకం, ముత్యాల తలంబ్రాలు –1 ప్యాకెట్, అన్నప్రసాదం అదనంగా ఐదుగురికి, దర్బారు సేవ, పవళింపు (ఏకాంత) సేవలో పాల్గొనవచ్చునని తెలపారు. అదేవిధంగా శ్రీరామనవమి ముత్యాల సమర్పణ టిక్కెట్లు రూ.10వేలు అని, వీటి సేవలు శ్రీరామనవమి కళ్యాణ సెక్టార్ రెండవ నెంబర్‌లో సెక్టార్ –2లో రెండు టిక్కెట్లు, కళ్యాణ వస్త్రాలు, ప్రసాదములు, 108 ముత్యాలతో కూడిన తలంబ్రాలు బహూకరించనున్నట్లు తెలిపారు. నిత్యపూల అలంకరణ సేవ (ఆదివారం మినహా) .. ఈ సేవ స్వామి వారికి, ఉప ఆలయాలకు అవసరమైన పూల దండలు సమర్పణకై టిక్కెట్ ధర రూ.5వేలు అని, పాల్గొన్న వారికి కండువా, జాకెట్ పీసు, 100 గ్రాముల చిన్నలడ్డూలు –2, అన్నప్రసాదం నలుగురికి, దంపతులకు లేదా ఒకరికి అంతరాలయ అర్చన నిర్వహించనున్నట్లు తెలిపారు. తులాభారం (ప్రతిరోజు) సేవకై స్లాట్లు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు, మధ్యాహ్నం 3 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు అందుబాటులలో ఉండునని, దీని టిక్కెట్ ధర రూ.100గా ప్రకటించారు.

## రాష్ట్రస్థాయి క్రీడాకారుల ఎంపిక

భూపాలపల్లి, ఎప్రిల్09, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్రస్థాయికి క్రీడాకారులను ఎంపిక చేశారు. పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన ఎంపిక కార్యక్రమంలో అండర్ 20 సంవత్సరాల విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 15, 16 తేదీలలో హన్మకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన పోటీలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్‌కు చెందిన పంతకాని సమ్మయ్య, పోక్కూరి చిన్న రాజయ్య, పర్ల శ్రీనివాస్, జాగరి అజయ్, పూతల సమ్మయ్య, సారంగపాణి, ప్రసాద్, బెడిక రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి వైద్య శిబిరానికి అపూర్వ స్పందన

కోల్‌బెల్ట్, ఎప్రిల్09, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియా సింగరేణి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంకు అపూర్వ స్పందన లభించింది. జంగేడులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్వహించిన వైద్య శిబిరంను సింగరేణి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు ప్రారంభించారు. సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో కేటికే ఓసీపీ 2 ప్రభావిత గ్రామాలైన గడ్డిగానిపల్లి, ఆకుదారివాడ, కాసింపల్లి, వేశాలపల్లి, బాలాజీనగర్, ఫక్కీరగడ్డ, కాకతీయకాలనీ, సుబాష్‌కాలనీ, గాంధీనగర్, రాంనగర్, శాంతినగర్‌కు చెందిన సుమారు 1200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజీఎం వెంకటయ్య, అధికారులు రామలింగం, జోతి, వెంకట్రామిరెడ్డి, బిక్షమయ్య, డాక్టర్ పద్మజ, సత్యనారాయణ, శివకేశవరావు, శ్యాంప్రసాద్, క్రాంతికుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, కౌన్సిలర్లు ఆకుదారి మమత, సరళ, దాట్ల శ్రీనివాస్, మురళీధర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, యూనియన్ నాయకులు బడితెల సమయ్య, ఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో ముగిసిన శ్రీ గోవిందరాజస్వామి రథయాత్ర



ప్రభాతవార్త– పోచమ్మమైదాన్:

వరంగల్ తూర్పు నియోజకవర్గం 27వ డివిజన్‌లోని రాసిన ప్రసిద్ధిగాంచిన శ్రీభూనీలాదేవి సమేత గోవిందరాజస్వామి పెద్ద రథోత్సవం ఆదివారం చివరి రోజు శ్రీహనుమత్ చంద్రశేఖర్ స్వామి శివాలయం వద్ద గోవిందరాజ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాసస్వామి, వరయోగుల లక్ష్మణస్వామి, శ్రీకాంత్ క్రాంతి స్వామి అర్చకుల బృందం నేతృత్వంలో బిందతీర్థం, దోలోత్సవం స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్‌కుమార్ ప్రత్యేక పూజల అనంతరం ముదిరాజ్ రథసారధి చింతాకుల సునీల్ ఆధ్వర్యంలో రథయాత్ర ముందుకు సాగింది. జంగం వారి వీధి గుండ్రోళ్లవాడ బండి నారాయణ వీధి, ముదిరాజ్‌వాడ మీదుగా రథయాత్ర గర్భగుడి స్థానానికి సాయంత్రం 6గంటల వరకు చేరుకుంది. ఎప్పటిలాగే ఆదివారం ఆనవాయితీగా మహిళలు అధిక సంఖ్యలో మంగళహారతులతో స్వాగతం పలుకుతై కోలాటం నృత్యాలు డప్పు వాయిద్యాలతో కోలాహలంగా పురవీధులలో ముందుకు సాగుతూ భక్తుల కొంగు బంగారమైన గోవిందుడు ఆశీర్వదిస్తూ అంగరంగ వైభవంగా కొనసాగింది. ఈ రథయాత్రలో స్థానిక ముదిరాజ్ పెద్దలు ఇప్ప ఆదినారాయణ వర్దశ్రీనివాస్, చెమ్మల రాజేందర్, బెల్సు కూరి రాజేందర్, గోపి చింతాకుల రాధకృష్ణ, సాగర్, ఈశ్వర్, డిస్కో యాదగిరి, మాధవ్, వంశీ, పాపయ్య, రాజు, అశోక్, సత్యం, రాజేష్, నర్ర శివ, సంగినేని గోవిందు శివ అరుణ్, శ్రీనివాస్, వేణు, నరహరి, బాలు, కిరణ్, మహేష్, ఉమేష్, చింటు తదితరులు పాల్గొన్నారు.

# కుళ్లి పురుగులు పట్టిన శవంతో భార్య జీవనం

## మృతదేహంతో నాలుగు రోజులుగా జాగారం-అనుమానాస్పద స్థితిలో రైల్వే రిటైర్డ్ ఉద్యోగి మృతి

వైరా, ఏప్రిల్09,(ప్రభాతవార్త): అనుమానాస్పదంగా మృతి చెందిన భర్త మృతదేహంతో నాలుగు రోజులుగా ఓ భార్య ఇంట్లోనే జాగారం చేసింది. ఆ భార్య తన భర్త చనిపోయిన విషయాన్ని కూడా గమనించలేక పోయింది. దీంతో నాలుగు రోజులుగా మంచం పైనే ఆ మృతదేహం కుళ్లిపోయి పురుగులు పట్టింది. మృతదేహం దుర్వాసన ఇంటి ప్రాంతమంతా గుప్పుమంటున్నా ఆ మతిస్థిమితం లేని భార్య నాలుగు రోజులుగా ఆ ఇంట్లోనే ఉంది. వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో ఈ సంఘటన జరిగింది. 20వ వార్డు లోని మిట్టపల్లి శివ రమణ రైస్ మిల్ సమీపంలో సొంత ఇంట్లో నివాసం ఉంటున్న బోగి వీరభద్రం(65) నాలుగు రోజుల క్రితం అనుమానాస్పదంగా మృతి చెందాడు. రైల్వేలో గ్యాంగ్ మ్యాన్‌గా పనిచేసి పదవీవిరమణ పొందిన బోగి వీరభద్రం వైరాలోని 20వ వార్డులో సొంత ఇంటిని నిర్మించుకున్నాడు. వీరభద్రం ఆయన భార్య మంగమ్మ ఆ ఇంట్లో నివాసం ఉంటున్నారు.



వీరభద్రం కుమారుడు బోగి వెంకటకృష్ణ ఖమ్మం బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో పనిచేసున్నారు. అయితే ఖమ్మంలో నివాసం ఉంటున్న వెంకటకృష్ణ తన తండ్రితో వీరభద్రం తరుచూ ఫోన్ చేస్తుంటాడు. ఈ నెల6వ తేదీన సాయంత్రం నాలుగు గంటల సమయంలో కూడా తండ్రి సుబ్బారావుతో ఫోన్‌లో మాట్లాడారు. తర్వాత అనంతరం వెంకటకృష్ణ ఎప్పుడు ఫోన్ చేసినా తండ్రి ఫోన్ ఎత్తకపోగా మతిస్థిమితం కోల్పోయిన తల్లి ఫోన్ ఎత్తి తన ఇష్టానుసారంగా మాట్లాడింది. దీంతో అనుమానం వచ్చిన వెంకటకృష్ణ ఆదివారం వైరాలోని తన తండ్రి ఇంటికి వచ్చాడు. అయితే ఇంట్లోకి వెళ్లిన వెంకటకృష్ణ తన తండ్రి వీరభద్రం మంచంపై మృతి చెందిన ఘటన చూసి షాక్ గురయ్యాడు. మృతదేహం కుళ్లిపోవడంతో పాటు పురుగులు పడి తీవ్ర దుర్వాసన వస్తుంది. అయితే వీరభద్రం తనకు గాయాలైనట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. దీంతో వీరభద్రం మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మంచం మీద ఉన్న మృతదేహంపై భార్య మంగమ్మ ఉప్పు, బియ్యం పోసింది. ఈ విషయాన్ని తెలుసుకున్న కొణిజర్ల హెడ్ కానిస్టేబుల్ దమ్మాలపాటి వెంకట సుబ్బారావు ఘటనా స్థలానికి చేరుకొని ప్రాథమిక విచారణ చేపట్టారు. మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం ఖమ్మం ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు. అయితే తన తండ్రి అనారోగ్యానికి గురి మృతి చెంది ఉంటాడని తనకు ఎవరిపై అనుమానాలు లేవని, మృతుడు కుమారుడు వెంకటకృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అన్నదానం ప్రారంభించిన ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు

తల్లాడ, ఏప్రిల్ 09, ప్రభాతవార్త: మండల పరిధిలోని అన్నారుగూడెంలో అంకమ్మ తిరునాళ్ళ సందర్భంగా దాతల సహకారంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మూడవ రోజు ఆదివారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాతలు గొర్ల ముత్తయ్య, రాములమ్మ దంపతులు, కుమారులు, కోడళ్ళు గొర్ల వెంకటేశ్వర్లు, నిర్మల, గొర్ల అర్జున్‌రావు,





లక్ష్మి, బొంతు రమేష్‌బాబు, సరస్వతి దంపతులు, కుమారులు, కోడళ్ళు బొంతు చంద్రం, నాగమణి దంపతులు, బొంతు పుల్లారావు, అనిత దంపతులతో పాటు బాలపేట సర్పంచ్ కోసూరి వెంకట నరసింహారావు, కర్నాటి లక్ష్మారెడ్డి, కేతేపల్లి భాస్కరరావు, గోవిందు శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు దొడ్డా చిన్న శ్రీనివాసరావు, మారెళ్ళ దేవేందర్‌రావు, దుగ్గినేని సత్యనారాయణ, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, దిరిశాల వెంకటయ్య, దిరిశాల శ్రీనివాసరావు, పేరసాని నరసింహారావు, యంద్రాతి రామారావు, రాయపాటి నరసింహారావు, దొడ్డ సాందీపులు తదితరులు పాల్గొన్నారు.

## చర్చి ఆవరణలో అన్నదానం

తల్లాడ, ఏప్రిల్ 09, ప్రభాతవార్త: యేసుక్రీస్తు పునరుత్థాన పండుగ (ఈస్టర్) సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని అన్నారుగూడెంలో బాప్టిస్ట్ చర్చి ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర కోశాధికారి పాస్టర్ మేకల ప్రసాద్ ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. అన్నదానం సుమారు 800 మందికిపైగా భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దైవ సేవకులు పాస్టర్ సుధాకర్, యెహోషువా, ఇమ్మానియేలు, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# అదుపు తప్పి వ్యాన్ బోల్తా

### పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త: మండల పరిధిలోని నారాయణపురం గ్రామ సమీపంలో అదుపుతప్పి బొలారో వ్యాన్ బోల్తా పడిన సంఘటన ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. సారపాక నుండి పలువురు భక్తులు మండల శివారు అటవీ ప్రాంతంలో వేంచేసి ఉన్న శ్రీ గుబ్బలమంగమ్మ తల్లి దేవాలయానికి వెళ్తుండగా నారాయణపురం వద్ద అదుపుతప్పిన వ్యాన్ బోల్తా పడింది. ఇందులో 12 మందికి స్వల్పగాయాలు అయ్యాయి. వెంటనే క్షతగాత్రులను అశ్వారావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

దేవదైర్శనానికి వెళ్తూ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న క్షతగాత్రులను బిఆర్ఎస్ నాయకులు పలువురు పరామర్శించి వారికి



ధైర్యం చెప్పారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి కోరారు. అదే విధంగా పలువురిని అంబులెన్స్‌లో భద్రాచలం వైద్యశాలకు తలరింపచేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, బండి పుల్లారావు, నిర్మల పుల్లారావు, సంకా ప్రసాదరావు, చిన్నంశెట్టి



సత్యనారాయణ, సత్యవరపు సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## పెద్దమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు



కల్లూరు, ఏప్రిల్ 09, ప్రభాతవార్త: కల్లూరు మండల పరిధిలోని బత్తులపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి దేవాలయంలో గత 8 రోజులుగా జరుగుతున్న రోజు వారీ ప్రత్యేక పూజా కార్యక్రమాలు తొమ్మిదవ రోజు ఆదివారంతో ముగిశాయి. ఊరేగింపు, కొల బియ్యం, పెద్దమ్మ తల్లి, పెద్దమ్మ తల్లి కళ్యాణం, కుండలాటలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలతో పాటు అర్చకులు పోతినేని కృష్ణ, ఆలయ కమిటి సభ్యులు భూష బ్రహ్మం, పోతిని రమేష్, రామినేని నాగరాజు, పోతిని వెంకటేశ్వర్లు, రేగుల నరసింహ, గ్రామ పెద్దలు, ప్రముఖులు, పాలకవర్గం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కల్లూరు, తల్లాడ, పెనుబల్లి, వైరా, వేంసూరు, ఏనుకూరు మండలాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈస్టర్ డే వేడుకలు



కల్లూరు, ఏప్రిల్ 09, ప్రభాతవార్త: కల్లూరు మండల పరిధిలోని పెద్దకోరుకొండి వివారణ పరిధిలోని 10 గ్రామాల క్రైస్తవులు పెద్దకోరుకొండిలోని పునీత జోజప్ప దేవాలయ ఆవరణలో శనివారం అర్ధరాత్రి నుంచి ఆదివారం మధ్యాహ్నం వరకు యేసు పునరుత్థాన పండుగను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మత బోధకులు జోజిబాబు, నరేష్‌లు ప్రత్యేకంగా బైబిల్ సందేశాన్ని బోధించారు. ఒకరినొకరు అలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమాల్లో పెద్దకోరుకొండి, ఎర్రబోయినపల్లి, చెన్నూరు, వెంకటాపురం, చిన్నకోరుకొండి, మర్లపాడు, పోచవరం, కిష్టారం తదితర గ్రామాల క్రైస్తవులు ప్రత్యేక పూజలు చేశారు. కల్లూరు లిటిల్ ఫ్లవర్, ఆర్‌సిఎం చర్చి పరిధితో మత బోధకులు విన్సెంట్, లూర్దు, దేవదానం క్రైస్తవులకు బైబిల్ సందేశాన్ని బోధించారు. ఈ కార్యక్రమంలో కప్పలబంధం, పేరువంచ, లింగాల, పుల్లయ్య బంజర్, లోకారం గ్రామాల క్రైస్తవులతో పాటు కన్యస్త్రీలు, ఉపదేశకులు, సంఘ పెద్దలు, సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి వైద్యానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే సండ్ర

తల్లాడ, ఏప్రిల్ 09, ప్రభాతవార్త:



మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో నాయిబ్రాహ్మణ నిరుపేద కుటుంబానికి చెందిన బేబి ఆద్య 5 సంవత్సరాల నుండి చెవుల వినికిడి సమస్యతో బాధపడుతూ వైద్యానికి ఆదుకోవాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యను సంప్రదించగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే సండ్ర హాస్పటల్ వైద్యులతో మాట్లాడి వైద్య ఖర్చుల ఎస్టిమేషన్‌ను తీసుకుని స్వయంగా హైద్రాబాద్ నందు ముఖ్యమంత్రి సహాయ నిధి కార్యాలయంకు తీసుకువెళ్ళి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎల్‌ఓసి స్కీమ్‌లో వైద్యానికి రూ. 7 లక్షలు మంజూరు చేయించి ఆదివారం స్వయంగా వారి ఇంటికి వెళ్ళి చిన్నారికి మంజూరు పత్రాన్ని అందజేసి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా సిఎం సహాయ నిధి పేద ప్రజలకు వరం లాంటిదని అన్నారు. ప్రత్యేక చొరవతో రూ. 7 లక్షలు ఎల్‌ఓసిను మంజూరు చేయించిన ఎమ్మెల్యే సండ్రకు చిన్నారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

# జన్మదిన వేడుకలు

**భద్రాచలం ప్రభాతవార్త:**

స్థానిక కేకే ఫంక్షన్ హాల్ నందు ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, పినపాక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు జన్మదినం సందర్భంగా వారి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బోధబోయిన బుచ్చయ్య, భద్రాచలం మండల అధ్యక్షులు ఏ.తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి కొండిచెట్టి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోగా ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చింతాడి చిట్టిబాబు, నర్రా రాము, దుమ్ముగూడెం మండల అధ్యక్షులు అన్నం సత్యనారాయణ మూర్తి, వెంకటాపురం మండల అధ్యక్షులు గంప రాంబాబు, భద్రాచలం గ్రంథాయలం చైర్మన్ మామిడి పుల్లారావు, సైనిక వెల్ఫేర్ డైరెక్టర్ తిప్పన సిద్ధులు, సీనియర్ నాయకులు తాళ్ల రవికుమార్, డివిజన్ యూత్ అధ్యక్షులు మల్లెల లోకేష్, ఎస్కే.సమీర్, మహేంద్ర, వాసు, సత్తి, మహిళా ప్రధాన కార్యదర్శి ములకలపల్లి మదారి, మాజీ ఎంపీటీసీ మానే కమల, మాజీ మండల



ప్రెసిడెంట్, మహిళా మాజీ మండల ప్రెసిడెంట్ కేతినేని లలిత, సీనియర్ నాయకులు వీర్ల భారతి, మైథిలి, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల శ్రీను, ఎస్టీ సెల్ అధ్యక్షులు అంబటికర కృష్ణ, 12వ వార్డు అధ్యక్షులు కొండిశెట్టి సురేష్, సాగర్, 1వ వార్డు అధ్యక్షులు మమిల్ల రాంబాబు, 11వ వార్డు అధ్యక్షులు ఒగ్గు రమణ, బేబీ, సలోమి, మరియమ్మ, లక్ష్మి, సీత, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. రేగా కాంతారావుకు ఆ సీతారామచంద్రస్వామి ఆశీస్సులు నిండుగా ఉండాలని ఆకాంక్షించారు.

## భక్తిశ్రద్ధలతో ప్రార్ధన మందిరాల్లో ఈస్టర్ వేడుకలు

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండలంలో అన్ని చర్చిలలో ఆదివారం భక్తిశ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్వ మానవాళి కోసం యేసు క్రీస్తు ప్రభువు సిలువపై మరణం పొందిన తర్వాత మూడవ రోజున పునరుత్థానుడిగా లేచిన రోజున పురస్కరించుకొని ఆయా ప్రార్ధన మందిరాలలో ప్రత్యేక ప్రార్ధనలు చేసి, ప్రత్యేక గేయాలు ఆలపించారు. ఈ సందర్భంగా భారత దేశ రక్షణ కొరకు, ప్రపంచంలో శాంతి వర్ధిల్లాలంటూ పాస్టర్లు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అదేవిధంగా యేసుక్రీస్తు ప్రభువు మృత్యుంజయుడుగా లేచిన సందర్భంగా ఆయా ప్రార్ధన మందిరాలలో ప్రత్యేకంగా బోధించారు. బూర్గంపహాడ్ మండలంలోని బూర్గంపహాడ్, సారపాక, మోరంపల్లి బంజర, లక్ష్మీపురం, సోంపల్లి, పినపాక, పట్టీనగర్, రెడ్డిపాలెం, ఇరవెండి తదితర గ్రామాల్లో ఈస్టర్ వేడుకలు ఘనంగా



నిర్వహించారు.

## అభాగ్యులకు అండగా ఆర్థిక భరోసాగా సీఎం సహాయనిధి

**కోదాడ రూరల్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

అభాగ్యులకు అండగా ఆర్థిక భరోసాగా సీఎం సహాయనిధి పథకమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోదాడ పట్టణ, మండల, అనంతగిరి, చిలుకూరు మండలాలకు చెందిన 217 మందికి సీఎం సహాయనిధి పథకం ద్వారా మంజూరైన రూ. 70.60 లక్షల విలువ గల చెక్కులను భాదితులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని ఆయన గుర్తు చేశారు. సీఎం సహానిధి పథకం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. ఆపదలో సిఎంఆర్ఎఫ్ ఆపద్బా ంధవుడిగా



ఆదుకుంటుందన ఆనరు. మానవతా దృక్పథంతో సీఎం కెసిఆర్ ధరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారన్నారు. వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరాగా నిలుసు _ందన్నారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలు స్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ఎంపిపిలు, మండల పార్టీ అధ్యక్షులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపి టిసిలు, కౌన్సిలర్లు, సొసైటీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ నగేష్

**ఆత్మకూర్(ఎం), ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**

స్థానిక బొడ్రాయి ప్రతిష్టాపన ప్రదేశం, మహాత్మా గాంధీ విగ్రహం చుట్టూ సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ ఆదివారం ప్రారంభించారు. త్వరలో జరిగే బొడ్రాయి నాభిశిల ప్రతిష్టాపన ఉత్సవాలలో గ్రామప్రజలు ఇబ్బంది పడకుండా అవసరమయ్యే మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, ఉప సర్పంచ్ దొంతరబోయిన నవ్య భాస్కర్, వార్డుసభ్యులు యాస విజయ వెంకట్‌రెడ్డి, బండారు సత్యనారాయణ, కోరె మల్లేషం, ఎలిమినేటి మురళీ, గ్రామపెద్దలు, అఖిలపక్ష నాయకులు తుమ్మల నర్సిరెడ్డి, యాస ఇంద్రారెడ్డి, లోడి వెంకటయ్య, గజరాజు కాశీనాథ్ పాల్గొన్నారు.




## దుమ్ముగూడెంలో రేగా జన్మదిన వేడుకలు



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు జన్మదిన వేడుకలను దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో లక్ష్మీనగరంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు కేక్‌ను కట్ చేసి స్వీట్లను పంచిపెట్టుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ .. రేగా కాంతారావు కృషితో జిల్లా అభివృద్ధి పథంలో నడుస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఎం.డీ.జానిపాషా, దామెర్ల శ్రీనివాసరావు, కెల్లా శేఖర్, కొత్త మల్లేష్, కొప్పుల సాగర్, పొడియం సుబ్బారావు, జిలకర్ర గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని డీ.కొత్తగూడెం గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంబవించి సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు ఆదివాసీ ఉన్నత ఉద్యోగి కే.వీ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండల ఏటీప



శాఖ ఒక క్వింటా బియ్యం, రూ.20వేల ఆర్థిక సహాయాన్ని ఆదివారం బాధితులకు అందించారు. ఈ సందర్భంగా ఏటిప రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరి జయబాబు, రాష్ట్ర నాయకుడు సోయం హనుమంతరావు తదితరులు మాట్లాడుతూ .. ఆపదలో ఉన్న ఆదివాసీ కుటుంబాలకు ఏటీప అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొమరం నాగయ్య, కళం సత్యనారాయణ, ఎన్.సత్యనారాయణ, వాసం ఆదినారాయణ, పూనెం రమేష్, అపకా శంకర్, ఏఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం కామరాజు, డివిజన్ అధ్యక్షుడు మల్లుదొర, స్థానిక సర్పంచ్ రామకృష్ణ, ఎంపీటీసీ తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీశ్రీశ్రీ లక్ష్మి కోటమైసమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం

*కోదాడ టౌన్, ఏప్రిల్ 9 (ప్రభాతవార్త)*

కోదాడ పట్టణంలోని బొడ్రాయి బజారులో ఉన్న శ్రీశ్రీశ్రీ లక్ష్మి కోటమైసమ్మ తల్లి ఆలయం నాలుగవ వార్షికోత్సవం వేదపండితుల నడుమ ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు జరిపి ప్రత్యేక పూలతో అందంగా అలంకరించారు. కోట మైసమ్మ తల్లి అమ్మవారు ఎంతో మహిమ కలిగి ఉన్నదని భక్తులు కోరిన కోరికలు తీర్చే అమ్మవారి ఆలయానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. పట్టణ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని నైవేద్యాలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా దంపతులు పీటలపై కూర్చుని హోమాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొడ్రాయి పునఃప్రతిష్ట కమిటీ, రైతు, ముత్యాలమ్మ కమిటీ సభ్యులు ఆవుల



రామారావు, రామినేని శ్రీనివాసరావు, పైడిమర్రి వెంకటనారాయణ, సట్టు నాగేశ్వరరావు, చింతలపాటి సైదయ్య, సుంకర నాగయ్య, గుండెల సూర్యనారాయణ, వేముల రాముడు, మేళ్లచెరువు కోటేశ్వరరావు, వట్టివేళ్ల రవీందర్‌రెడ్డి, వెంకయ్య, భీమయ్య, పుల్లయ్య, పందిరి సత్యనారాయణ, గంధం పాండు, ఆలేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## వెంకటేశ్వర్లుకు ఆర్థిక సహాయం



*ఎర్రుపాలెం, ఏప్రిల్ 9, (ప్రభాతవార్త) :*

ఎర్రుపాలెం గ్రామానికి చెందినటువంటి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దేవరకొండ వెంకటేశ్వర్లు గత కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతున్నారని తెలుసుకొని ఆదివారం ఎర్రుపాలెం మండల ఎస్సై, పెగళ్ళపాడు యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఆర్థిక సహాయం రూ. 10వేలు, ఒక రైస్ బ్యాగు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం మండల సబ్ ఇన్స్పెక్టర్ సురేష్, పెగళ్ళపాడు సర్పంచ్ సగ్గుర్తి రాజేశ్వరి, ఎంపీటీసీ సగ్గుర్తి కిశోర్‌బాబు, యూత్ సభ్యులు సగ్గుర్తి కృష్ణచైతన్య, సగ్గుర్తి ముత్యాలరావు, సంద్రు రాంబాబు, గూడూరు నర్సింహారెడ్డి, సంద్రు వెంకటరత్నం, సగ్గుర్తి చంటి తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లు ఐక్యంగా ఉండాలి

*మునగాల, ఏప్రిల్ 9 (ప్రభాతవార్త)*




ముదిరాజ్‌ల ఐక్యత కోసం కులస్తులంతా ఐక్యంగా సంఘటితంగా ఉండాలని ఆర్లగూడెం మాజీ సర్పంచ్ అల్లి ఈరయ్య పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని నేలమర్రి గ్రామంలో ముదిరాజ్‌ల ఐక్యత కోసం గ్రామ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ కులానికి చెందిన విద్యార్థులు చదువులో వెనుకంజలో ఉన్నారని, ఉన్నత చదువుల కోసం కష్టపడి చదివించి ఉన్నత శిఖరాలకు ఎదిగే బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముదిరాజ్‌లు ఐకమత్యంగా ఉండి వారి సమ స్యలు సామరస్యంగా పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ముసి శ్రీనివాసరావు, ముసి మట్టయ్య, సారగండ్ల సత్తయ్య, కాకి సీతారాములు, పిట్టల లక్ష్మయ్య, చింతకాయల శ్రీను, నాయిని మల్లయ్యలు పాల్గొన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా రంగరబోయిన వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా జడిగల వెంకటేశ్వర్లు, తోకల రవి, చిన్న వెంకన్న, ఎల్లయ్య, వెంకన్న, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పౌల్ట్రీ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

*ఆత్మకూర్(ఎం), ఏప్రిల్ 9 (ప్రభాతవార్త) :*



మండలంలోని పారుపల్లి గ్రామంలో ఇటీవల వీచిన ఈదురు గాలులకు నష్టపోయిన పౌల్ట్రీ రైతులను మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం పరామర్శించారు. నష్ట పోయిన పౌల్ట్రీ రైతులకు 20లక్షల ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని జడ్పీటీసీ నరేంద్రగుప్త ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సిద్దులు, అనంతరెడ్డి,హనుమంతు, నరసయ్య, శ్రీశైలం,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల్లో యాదాద్రి భజన సేవాసమితి సభ్యులు

*యాదగిరిగుట్ట, ఏప్రిల్ 9 (ప్రభాతవార్త) :*



ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 9,10తేదీల్లో శ్రీ కళావేదిక ఇంద్రాణి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం తిరుపతి మహంతి ఆడిటోరియంలో యాదాద్రి భజన సేవాసమితి సభ్యులు పాల్గొని భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు పెండెం శ్రీనివాస్ గురుస్వామి మాట్లాడుతూ ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలలో యాదాద్రి సేవా సమితి సభ్యులు పాల్గొని భజనలు చేయడం చాలా సంతోషంగా ఉందని, ఈ అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయగిరి శ్రీనివాస్ గురుస్వామి, కళాసికం జగదీష్, కూరల సందీప్‌చారి, వల్లకాటి సురేష్,దొమ్మాట భాస్కర్, శ్రీనివాస్‌చారి తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ

*యాదగిరిగుట్ట, ఏప్రిల్ 9 (ప్రభాతవార్త) :*



యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని ఆదివారం ఎమ్మెల్సీ కె రాఘోత్తమ్‌రెడ్డి దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా మెంబర్, సెక్రెటరీ(టెక్నికల్) మహబీర్ సింగ్ వారి కుటుంబసమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## గ్రామ కాంగ్రెస్ కమిటీతో ఇంటింటికి ప్రచారం



*ఎర్రుపాలెం, ఏప్రిల్ 9, (ప్రభాతవార్త) :*

హత్ సే హత్ జోడో యాత్రలో భాగంగా ఆదివారం ఎర్రుపాలెం లక్ష్మీపురం గ్రామంలో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ కమిటీతో కలిపి ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా



నందిని భట్టి విక్రమార్క హాజరై ప్రతి ఇంటికి తిరుగుతూ రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన జోడోయాత్ర గురించి వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు ఏమి చేస్తామని వివరిస్తూ ఇప్పటివరకు అధికారంలో ఉన్న బీజేపీ టీఆర్ఎస్ పార్టీలు చేసిన మోసం గురించి వివరిస్తూ కాంగ్రెస్ కరపత్రం, డోర్ పోస్టర్‌ను అందిసూతన గడపగడపకి ప్రచారం పెద్ద ఎత్తున కార్యకర్తలతో కలిసి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, బండారు నర్సింహారావు, శీలం ప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీ తల్లపురెడ్డి ప్రవళిక, తల్లపురెడ్డి నాగిరెడ్డి, వాకా స్రవంతి, కాంగ్రెస్ నాయకులు అనుమోలు వెంకటకృష్ణారావు, యన్నం పిచ్చిరెడ్డి, దేవరకొండ శ్రీను, లింగాల నాగేశ్వరరావు, గుడేటి బాబురావు, సంద్రు జనార్దన్, పిల్లిబోస్ బాబు, సూరంశెట్టి రాజేష్, దేవరకొండ ఏడుకొండలు, దుంపా కోటిరెడ్డి, వి చిన్న పుల్లారెడ్డి, ఏం ఆదమ్, వి శాంతయ్య, శీలం రామిరెడ్డి,

## నిరుద్యోగులకు తోడ్పాటునందించడం అభినందనీయం

*కోదాడ టౌన్, ఏప్రిల్ 9 (ప్రభాతవార్త)*

నిరుద్యోగులకు తోడ్పడాటునందిస్తూ అండగా నిలుస్తున్న బిఎస్పీ కోదాడ నియోజకవర్గ ఇంచార్జి పిల్లుట్ల శ్రీనివాస్ అభినందనీయులని మాజీ సర్పంచ్ పార సీతయ్య అన్నారు. ఆదివారం స్థానిక గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న యువతీ యువకులకు మూడవ రోజు ఏర్పాటు చేసిన భోజన సదుపాయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజితో నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఇటువంటి సమయంలో యువతకు ఓదార్పుగా పిల్లుట్ల శ్రీనివాస్ నిలవడం ఆదర్శనీయమన్నారు. నిరుద్యోగులకు అన్యాయం జరగకుండా అందరూ సహకారం అందించాలన్నారు. నిరుద్యోగుల సౌకర్యం కోసం ఫ్యాన్, లైట్, స్టడీ చైర్స్ ఏర్పాటు చేసి భోజన ప్రారంభానికి తనను ఆహ్వానించడం ఆనందంగా ఉందన్నారు. పిల్లుట్ల శ్రీనివాస్ నిరుద్యోగులకు అందిసు_న్న తోడా_టుకు తన సహకారం ఉంటుందన్నారు. అనంతరం పిల్లుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ నిరుద్యోగులకు అండగా ఉంటారన్నారు. ప్రవీణ్‌కుమార్ దీక్షకు దిగి వచ్చి ప్రభుత్వం గ్రూప్-1 పరీక్ష రద్దు చేసిందన్నారు. నిరుద్యోగులు ఆత్మవిశ్వాసం పెంచుకోవాలన్నారు.

## సైకిల్‌యాత్రకు ఎమ్మెల్యే చిరుమర్తి సంఘీభావం

*కట్టంగూర్, ఏప్రిల్ 9 (ప్రభాతవార్త)*

నూతనంగా నిర్మిస్తున్న పార్లమెంట్‌కు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పేరు పెట్టాలని, తెలంగాణలో సచివాలయానికి సిఎం కెసిఆర్ అంబేద్కర్ పేరును పెట్టడంతోపాటు దళితులకొరకు దళిత బంధు పథకాన్ని తీసుకురావడంతో కృతజ్ఞతగా నకిరేకల్ మండలంలోని చందంపల్లికి చెందిన యేసయ్య చేపట్టిన సైకిల్‌యాత్ర ఆదివారం కట్టంగూర్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా కట్టంగూర్‌లో నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య యేసయ్య యాత్రకు సంఘీభావం ప్రకటించి అభినందించారు. తెలంగాణలో సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు అన్నివిధాలుగా అండగా ఉంటుందని, అందుకు ప్రభుత్వం చేపట్టే దళితబంధు పథకం, నూతన సచివాలయానికి అంబేద్కర్ పేరును పెట్టడమే నిదర్శనమన్నారు. ఎమ్మెల్యే వెంట జడ్పీటిసి తరాల బలరామ్, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, బిఆర్ఎస్ నాయకులు పెద్ది బాలనర్సింహగౌడ్, అంతటి శ్రీను, కానుగు లింగయ్య తదితరులు ఉన్నారు.




## ఘనంగా ఈస్టర్

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 9 - ప్రభాతవార్త:**



పట్టణంలోని ప్రార్ధనా మందిరాల్లో ఆదివారం నాడు ఈస్టర్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఏసుక్రీస్తు శిలువ మరణం పొందిన తరువాత మూడవ రోజు మరలా పునరుద్దానుడైన సందర్భంగా ఈస్టర్ వేడుకలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ఆదివారం తెల్లవారు జామున నుంచే చర్చీల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిస్తున్నారు. పట్టణంలోని రామవరం వన్నందాస్‌గడ్డలో ఉన్న నజరేన్ చర్చిలో రెవరెండ్ సామ్యూల్ సుధాకర్, రెవరెండ్ సుకేషినిలు దేవుని మాటలను క్రైస్తవులకు వివరించారు. ప్రత్యేక గీతాలను ఆలపించారు.

## నియంతపాలనకు చరమగీతం పాడుదాం: కామేష్

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 9 - ప్రభాతవార్త:**



రాష్ట్రంలో నియంత పాలనకు చరమగీతం పాడుదామని బహుజన్ సమాజ్‌పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. ఆదివారం పార్టీ శ్రేణులతో కలిసి పట్టణంలో కరపత్రాలు పంపిణీ చేశారు. రాష్ట్రంలో నియంత పాలన కొనుసాగుతోందని, రాష్ట్రాన్ని అనేక రకాలుగా దోచుకుంటోందని, విచ్చలవిడిగా బెల్టు షాపులను ప్రోత్సహించడం వల్ల మద్యాన్ని ఏరులై పారిస్తోందని విమర్శించారు, ప్రజలకు కనీస అవసరాలైన విద్య, వైద్యంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. జనాభాలో 85 శాతం ఉన్న బహుజనుల హక్కులను స్వేచ్ఛను అగ్రవర్ణ పాలకులు కాలరాస్తున్నారని బహుజనుల జీవితాలతో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి సామా జిక మార్పులతో రాజ్యాంగాన్ని పూర్తి స్థాయిలో అమలు పర్చాలంటే రాజ్యాది . కారం ద్వారానే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సాయి, నాగుల రవికుమార్, సిద్దంకి మల్లేష్, పవన్ కల్యాణ్, వంగా రవిశంకర్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా రాంజీ గోండ్ వర్ధంతి

**జూలూరుపాడు, ఏప్రిల్ 9 - ప్రభాతవార్త:**




కొమరంభీం ఫౌండేషన్ జూలూరుపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో సూరారం గ్రామంలో రాంజీగోండ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా 17 ఆదివాసీ గ్రామాల నుంచి 300 పైగా పాల్గొన్నారు. ఒడిస్సా నుంచి కూలీ పనుల నిమిత్తం వలస వచ్చిన ఆదివాసీ కోయలకు వంద మందికి చీరెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సోడె శ్రీరాం, తెల్లం నరసింహారావు దొర, బచ్చల లక్ష్మయ్య, పాయం రాజేంద్రప్రసాద్, సంగం నాగరాజు, సిద్దబోయిన రాంమూర్తి, సిద్దబోయిన పుల్లారావు, సిద్దబోయిన మోహన్, బచ్చల రాంబాబు, సిద్దబోయిన కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ వాత్సల్య పథకాన్ని ఉపయోగించుకోండి

**పాల్వంచ, ఫిబ్రవరి 9 - ప్రభాతవార్త:**

బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పాల్వంచలో దమ్మపేట సెంటర్‌లో సమావేశం నిర్వహించారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... 1 నుంచి 18 సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలకు తల్లి లేదా తండ్రి లేదా ఇద్దరు కోల్పోయి ఇబ్బంది పడుతున్న పిల్లల కోసం కేంద్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిషన్ వాత్సల్య పథకం ద్వారా నెలకు రూ.4 వేలు ఆర్థిక సాయం చేస్తుందని, ఈ పథకం ద్వారా వచ్చే డబ్బులు పిల్లల విద్య, వైద్యం కోసం సహాయపడతాయని అన్నారు. ఎంతోమంది నిస్సహాయ స్థితిలో ఉన్న పిల్లలకు ఈ పథకం మేలు చేస్తుందని అన్నారు. ఈ పథకం తల్లితండ్రి కోల్పోయిన వారే కాకుండా



విధి వైపరీత్య రోడ్డున పడ్డ పిల్లలు, తల్లిదండ్రి తీవ్రమైన జబ్బులతో బాధపడుతున్న వారి పిల్లలు, చిన్న వయస్సులోనే వివిధ కారణాలతో తల్లి దండ్రులకు దూరంగా బాలకార్మికులుగా మారిన వారు అర్హులని అన్నారు. ఈ పథకం ధరఖాస్తుకి గ్రామీణ ప్రాంతంలో నివసించే వారి సంవత్సర ఆదాయం రూ.72 వేలు, పట్టణ ప్రాంతాల్లో నివసించే వారి సంవత్సర ఆదాయం రూ.92 వేలు ఉండాలని అన్నారు. పిల్లల ఆధార్‌కార్డు, వారి జనన ధృవీకరణ పత్రాలు, చనిపోయని తల్లి లేదా తండ్రి మరణ ధృవీకరణ పత్రాలు, తల్లి తండ్రి విడిపోతే విడాకుల పత్రాలు వారి పేరు మీద బ్యాంకు ఖాతాలు, వారి సంరక్షుల ఆధార్ కార్డు సంబంధిత ఆధారాలతో స్థానిక అంగన్‌వాడీ కేంద్రాలను సంప్రదించి ఈ పథకాన్ని ఉపయోగించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు మనుపురి ప్రభాకర్, బత్తుల వెంకటేశ్వర్లు, మాలోత్ ప్రశాంత్, మాదారపు లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రాభివృద్ధి బీజేపీకే సాధ్యం

- పట్టణంలో గడపగడపకు బీజేపీ కార్యక్రమం

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 9 - ప్రభాతవార్త:**

జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న పల్లె పల్లెకు ఓబీసీ ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని పట్టణంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో బీజేపీ నాయకులు పర్యటిస్తూ ఇంటింటికీ కరపత్రాలు పంచారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా జాతీయ ఓబీసీ జిల్లా కో ఆరినడనేటర్ కేవీ రంగా కిరణ్, ఆకుల నాగేశ్వరరావులు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ఓబీసీల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రధాని మోడీ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి సంక్షేమ పథకాలు చేపడుతూ దేశ



ప్రజల మన్నన పొందుతున్నారని అన్నారు. మొట్టమొదటి సారి కేంద్రంలో 27 మంది ఓబీసీలకు మంత్రివర్గంలో స్థానం కల్పించిన ఘనత నరేంద్ర మోడీకి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో లక్మాన్ అగర్వాల్, రాయుడు నాగేశ్వరరావు, నరేంద్రబాబు, చింతలచెర్వు శ్రీనివాసరావు, రవిగౌడ్, జల్లారపు శ్రీనివాస్, మోహన్‌రావు, లక్మాన్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**పాల్వంచ, ఫిబ్రవరి 9 - ప్రభాతవార్త:**



పాల్వంచ పట్టణానికి చెందిన కాంట్రాక్టర్స్ కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఐఎన్‌టీఎస్‌వో ఫైనల్ లెవల్‌లో అత్యద్భుత విజయం సాధించారు. 6వ తరగతికి చెందిన అభిచరిష్మ 3వ బహుమతి, 4వ తరగతికి చెందిన శ్రీహాన్ 4వ బహుమతి, 9వ తరగతికి చెందిన జేయని 5వ బహుమతిని సాధించారు. ఈ విజయం సాధించిన విద్యార్థులను ఆదివారం అభినందించారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపాల్ ఇస్మాయిల్, డీన్ నాగేశ్వరరావు, సీ ఇంచార్జి నరేష్, ప్రైమరీ ఇంచార్జి వర్ధిని, విద్యార్థులు పాల్గొన్నారు. వీరిని చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఆర్ఐ జయప్రకాష్‌లు అభినందించి భవిష్యత్తులో మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు.

## కొట్టి వెంకటేశ్వర్లును పరామర్శించిన నాయకులు

**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 9 - ప్రభాతవార్త:**



బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు సతీమణి దశదిన కర్మలకు ఎంపీపీ భూక్యా సోనా హాజరయ్యారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీటీసీల కో ఆప్షన్ మెంబర్ జక్కుల సుందర్‌రావు, అశోక్‌నగర్ ఎంపీటీసీ గుర్రం బాబురావు, వివిధ పంచాయతీల సర్పంచ్‌లు, మండల అధ్యక్షుడు మాలోత్ బలరాం నాయక్, ఉపాధ్యక్షుడు భూక్యా పద్మ, శేషగిరి నగర్ పంచాయతీ సర్పంచ్ ఆంగోత్ కిషన్, సాటివారిగూడెం సర్పంచ్ పూనెం సంధ్య, సీతారాంపురం పంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ లాలు, ప్రశాంతినగర్ సర్పంచ్ కోరం చంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయకులు వాంకుడోత్ శ్రీను, నునావత్ సేవ, బానోత్ రవి, ధరావత్ వెంకన్న, వాంకుడోత్ హేమ్లా, వినోద్, అశోక్, బానోత్ శ్రీను, తరుణ్, రాజా తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా ఈస్టర్ వేడుకలు

**చండ్రుగొండ, ఏప్రిల్ 9 - ప్రభాతవార్త:**



మండలంలోని క్రైస్తవ సోదరులు ఆదివారం ఈస్టర్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చండ్రుగొండ పాస్ట్రేట్ సీఎస్ఐ చైర్మన్ రెవరెండ్ ఎం.దేవదానం పాస్టర్ ఆధ్వర్యంలో చండ్రుగొండ గానుగపాడు, మద్దుకూరు, గుంపెన గ్రామాల్లో ఉన్న సీఎస్ఐ చర్చిలను మల్లెపూలతో అలంకరించారు. ఆదివారం వేకువ జామునే మూడు గంటలకే మందిరాల్లో పునరుద్దారణ పండుగ ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టారు. ఈ సందర్భంగా క్రైస్తవ విశ్వాసులకు పునరుద్దారణ అనగా ఏసుప్రభు చనిపోయి మూడవ రోజు తిరిగి లేచిన రోజును పునరుద్దారణ అంటూ బోదించారు. మనుషుల పాపాల నుంచి రక్షించేందుకు తను రక్తమును చిందించి మరణించి ఆయన ముందుగానే చెప్పినట్లుగా నేను మరలా మూడవ రోజు తిరిగి లేస్తానని అంటూ వాగ్దానం చేసిన ఏసుప్రభు ఆదివారం వేకువ జామున సమాధి నుంచి ప్రభు లేచినట్లు బైబిల్ లేఖనము ద్వారా పాస్టర్ దేవదానం బోదించారు. అదే విధంగా మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న పాస్టర్ చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి ఈస్టర్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే చిరుమర్తి పరామర్శ

**కట్టంగూర్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

మండలంలోని మునుకుంట్లకు చెందిన గంటెకంపు గణేష్ మృతి చెందడంతో ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మృతదేహానికి పూలమాల వేసి, కుటుంసభ్యులను ఓదార్చి ఘనంగా నివాళులర్పించారు. గణేష్ కుటుంబాన్ని అన్నివిధాలుగా ప్రభుత్వపరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే చిరుమర్తి వెంట జడ్పీటిసి తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహా, వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పెద్ది బాలనర్సింహగౌడ్, అంతటి శ్రీను, కానుగు లింగయ్య, బిఆర్ఎస్ యువ నాయకులు వల్లపు రమేష్, శ్రీను, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లా కేంద్రంలో జరిగే పెన్షనర్ల ధర్నాను విజయవంతం చేయాలి

**తుంగతుర్తి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**
పెన్షనర్ల సమస్యల సాధన కోసం నేడు కలెక్టరేట్ల కార్యాలయం ముందు జరిగే పెన్షనర్ల ధర్నాను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఒరుగంటి సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పి. సంతోష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల స్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. దీర్ఘకాలికంగా ఉన్న పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని అన్నారు. పెన్షనర్లకు ప్రతి నెల ఒకటవ తేదీన వేతనాలు అందజేయాలని పెన్షనర్లకు ఆదాయ పరిమితి నుండి మినహాయించి, పెన్షనర్ల క్వాంటంను 70 సంవత్సరాలు బదులుగా 65 సంవత్సరాలు చేయాలని అన్నారు. ప్రస్తుతం పెన్షనర్లకు కమిటీ షన్ 15 సంవత్సరాలు ఉన్నదని దానిని 12 సంవత్సరాలకు కుదించాలని డిమాండ్ చేశారు. నేడు జిల్లాలో కేంద్రంలో



కలెక్టరేట్ కార్యాలయం ముందు పెన్షనర్ల దర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంగం జిల్లా అసోసియేషన్ అద్యక్షులు రవీందర్‌రెడ్డి, మండల కార్యదర్శి పలుసు పుల్లయ్య, కార్యదర్శి దాసు, ఉపేందర్, కోశాదికారి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల అంక్షలతో నిలిచిన ధాన్యం రవాణా

## -ఆందోళణ చేపట్టిన రవాణాదారులు..
## ధాన్యం కుళ్లిపోతాయానే వినతితో లారీలకు అనుమతులు

**మిర్యాలగూడ క్రైం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**
అంధ్ర ప్రాంతంలో రైతుల నుండి ధాన్యం తకు ్కవ ధరకు కొనుగోలు చేసి వాటిని తెలంగాణ ప్రాంతంలో ఎకు ్కవ ధరకు విక్రయించడంతో ఇక ్కడి రైతులకు ధాన్యం విక్రయాలలో ్ల అన్యాయం జరుగుతుందని రైతులు అందోళన చేపట ్టడంతో ఉన్నతాధికారులు సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద భారీగా నిఘా పెంచారు. ఇటీవల జిల్లా అదనపు కలెక ్టర్ కె.భాస ్కర్‌రావు అదేశాల మేరకు రెవిన్యూ, మారె ్కటింగ్, పోలీస్‌శాఖల అధ ్వర్యంలో మండలంలోని అలగడప చెక్‌పోస ్ట వద ్ద భారీగా నిఘా ఏరా ్పటు చేసి అంధ్రా ప్రాంత రైతుల ధాన్యం రవాణాను నిలిపివేశారు. శనివారం సాయంత్రం నుండి అంధ్రప్రాంతం నుండి భారీగా ధాన్యం లోడ్‌లతో వసు ్తన్న లారీలను ఉన్నతాధికారుల అదేశాల మేరకు నిలిపివేశారు.





దీంతో అందోళన చెందిన రవాణదారులు రవాణ నిలిపివేసు ్తన్నట్లు ముందస్తు సమాచారం లేకపోవడంతో తాము ధాన్యాన్ని తరలించేందుకు వచా ్చమని, ఇప ్పడు మా లారీలను అనుమతించకుంటే తెచ్చి ధాన్యం కూళ్లిపోయే పరిస్థితి ఉందని, దీంతో తాము తీవ్రంగా నష్టపోతామని అందోళన వ్యక్తం చేశారు. సుమారు 150 లారీలు ఇతర జిల్లాల నుండి ధాన్యం రవాణ చేస్తుండడంతో అయాశాఖల అధికారులు ఉన్నతాధికారుల అదేశాల మేరకు తాము లారీలను నిలిపివేసినట్లు తెలిపారు. దీంతో నిఘా విధిలో ఉన్న అధికారులు లారీలను మిర్యాలగూడకు అనుమతించడంతో రైతులు శాంతించారు.

# నేడు పది భౌతిక, జీవశాస్త్ర పరీక్ష నిర్వహణ

## నియమ నిబంధనలు ఇవే

**నడిగూడెం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**
పదవ తరగతి వార్షిక పరీక్షల్లో భాగంగా నేడు భౌతిక, జీవశాస్త్ర పరీక్ష నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ రెండు పరీక్షలు ఎలా నిర్వహించాలో ఎస్ఎస్‌సి పరీక్షల విభాగం అధికారులు నియమ నిబంధనలు రూపొందించి ఉత్తర్వులు జారీ చేశారు. భౌతిక శాస్త్రం పరీక్షకు సంబంధించి ఉదయం 9 గంటలకు ఇన్విజిలేటర్లు విద్యార్థులకు ఓఎంఆర్ మెయిన్ ఆన్సర్ బుక్‌లెట్స్ ఇవ్వాలి. 9:15 గంటలకు సీఎస్, డీవోలు భౌతికశాస్త్రం పార్టు-ఎ ప్రశ్నాపత్రాల బండిల్ ఓపెన్ చేయాలి. 9:30 గంటలకు ఇన్విజిలేటర్లు ప్రశ్నాపత్రాలను విద్యార్థులకు అందజేయాలి. 10:30 గంటలకు సీఎస్, డీవోలు భౌతికశాస్త్రం పార్ట్-బి ప్రశ్నాపత్రాల బండిల్ ఓపెన్ చేయాలి. 10:45 గంటలకు పార్ట్ - బి ప్రశ్నాపత్రాలను ఇన్విజిలేటర్లు విద్యార్థులకు ఇవ్వాలి. 11 గంటలకు విద్యార్థుల నుండి భౌతికశాస్త్రం జవాబు పత్రాలను ఇన్విజిలేటర్లు తీసుకుని సీఎస్, డీవోలకు అందజేయాలి. జవాబు పత్రాల చివర ఓఎంఆర్ పైన, అవసరమైన చోట ఇన్విజిలేటర్లు సంతకాలు చేయాలి. జీవశాస్త్రం పరీక్ష నిర్వహణకు సంబంధించి ఉదయం 11:05 గంటలకు ఇన్విజిలేటర్లు విద్యార్థులకు ఓఎంఆర్, మెయిన్ ఆన్సర్ బుక్‌లెట్‌లు ఇవ్వాలి. తిరిగి 11:05 గంటలకు సీఎస్, డీవోలు జీవశాస్త్రం పార్ట్-ఎ ప్రశ్నాపత్రాల బండిల్ ఓపెన్ చేయాలి. 11:20 గంటలకు సీఎస్, డీవోలు ప్రశ్నాపత్రాలను ఇన్విజిలేటర్లకు ఇవ్వగా వెంటనే వారు విద్యార్థులకు అందజేయాలి. 11:20 గంటల నుండి 11:50 గంటల వరకు సీఎస్, డీవోలు భౌతికశాస్త్రం జవాబు పత్రాలను మీడియం వారీగా సెపరేట్ బండిల్స్ ప్యాక్ చేసుకోవాలి. 12:20 గంటలకు సీఎస్, డీవోలు జీవశాస్త్రం పార్ట్-బి ప్రశ్నాపత్రాల బండిల్ ఓపెన్ చేయాలి. 12:35 గంటలకు పార్ట్ - బి ప్రశ్నాపత్రాలను ఇన్విజిలేటర్లు విద్యార్థులకు ఇవ్వాలి. 12:50 గంటలకు విద్యార్థుల నుండి జీవశాస్త్రం జవాబు పత్రాలను ఇన్విజిలేటర్లు తీసుకుని సీఎస్, డీవోలకు అందజేయాలి. 12:50 గంటల తరువాత సీఎస్, డీవోలు జీవశాస్త్రం జవాబు పత్రాలను మీడియం వారీగా సెపరేట్ బండిల్స్ ప్యాక్ చేసుకోవాలి. జవాబు పత్రాల చివర, ఓఎంఆర్ పైన అవసరమైన చోట ఇన్విజిలేటర్లు సంతకాలు చేయాల్సి ఉంటుంది. ఒకటే రోజు రెండు పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సీఎస్, డీవోలు, ఇన్విజిలేటర్లకు సూచించారు.




# బొడ్రాయి ప్రతిష్టలో పాల్గొన్న ఎంఎల్ఎ

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**
నేరేడుకొమ్ము మండలం కేతేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవం కార్యక్రమానికి దేవరకొండ శాసనసభ్యులు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ దైవ చింతన కలిగి ఉండాలని ఆయన అన్నారు. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈసందర్భంగా ఎంఎల్ఎ రవీంద్ర కుమార్‌ని సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి బాణావత్ పద్మహన్మానాయక్, జడ్‌పిటిసి బాలు నాయక్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లోకసాని తిరపతయ్య, పిఎసిఎస్ ఛైర్మన్ ముక్కమల్ల బాలయ్య, వైస్ ఎంపిపి ఆరెకంటి ముత్యాలమ్మరాములు, బిఆర్ఎస్ దేవరకొండ మండల అధ్యక్షులు టివిఎన్ రెడ్డి, సర్పంచ్ రాజు, మండల ప్రధాన కార్యదర్శి కేతావత్ రవీందర్ పల్స బాలమణివెంకటయ్య, వంకూనవత్, బిక్కు నాయక్, బషీర్, నగేష్, మకటలాల్, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులకు తమ పిల్లలను కలవనివ్వని ప్రిన్సిపాల్

**కొండమల్లేపలి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**



కొండమల్లేపల్లి మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిబాపూలే సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు రెండవ ఆదివారం కావడంతో తమ పిల్లలను చూసేందుకు గేటు బయిట ఎండలో పడికాపులు కాసారు. తమ పిల్లల్ని చూడటానికి గేటు దగ్గర తీవ్రమైన ఎండలో నిలబడి గేటు తీయమని అక్కడ ఉన్న వాచ్‌మెన్‌ని కోరగా తీయవద్దని అక్కడ ఉన్న ప్రిన్సిపాల్ చెప్పాడని అలాగే మీ పిల్లల్ని వచ్చే ఆదివారం రావాలని ఈరోజు చూడటం కుదరదని తేల్చి చెప్పడంతో పిల్లలకు తెచ్చిన ఆహారాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు మిగిలిన ఆహారాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు తిని మిగిలిన ఆహారాన్ని పడేశారు. ఈ విషయంపై ప్రిన్సిపాల్‌ను విలేకర్లు వివరణ కోరగా మీరు ఎవరైతే నాకేంటి నేను డ్రైవింగ్‌లో ఉన్నాను అని సమాదానం ఇచ్చారు.

# భక్తిశ్రద్ధలతో ఈస్టర్

**మాడ్గులపల్లి ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**
మండలంలోని పలుగ్రాయాల్లో ఆదివారం క్రైస్తవులు ఈస్టర్ పర్యదినాని ్న అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్యహించారు. ఈస్టర్ సందర్భంగా చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండలంలోని కల్వలపాలెం గ్రామంలోని తెలుగుబాప్టిస్ట్ చర్చిలో జరిగిన ఈస్టర్ వేడుకలలో ఎంపిపి పోకల శ్రీవిద్యారాజు పాల్గొన్నారు. సంఘకాపరి రెవ హరిబాబు నకిరెకంటి మాట్లాడుతూ క్రీస్తు శుభ శుక్రవారం మరణించి మూడు రోజుల తదుపరి తిరిగి లేచి మృత్యుంజయుడుగా ఈ లోకానికి ప్రేమను శాంతిని తీసుక వచ్చాడని సందేశం ఇచ్చారు. ఎంపిపి పోకల శ్రీవిద్యరాజు మాట్లాడుతూ క్రీస్తు మాదిరిగా లోకంలో ప్రేమ చూపిస్తూ నిజమైన క్రైస్తవులుగా జీవించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాస్టర్ మోసెస్ స్పర్జన్ సంఘ సభ్యులు ఆదాము వెంకటయ్య వెంకన్న అబ్రహం డానియేలు దిలీప్ జానయ్య మార్కయ్య ఏసోబు సందీప్ బెంజిమెన్ క్రాంతి, అశోక్ ఇజ్రాయేల్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి ఎంసెట్ పరీక్షకు అనూహ్యస్పందన



**సారపాక ప్రభాతవార్త:** సారపాకలోని బ్రిలియంట్ జూనియర్ కాలేజ్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జిల్లాస్థాయి ఎంసెట్ మోడల్ పరీక్షకు అనూహ్యస్పందన లభించింది. వివిధ కాలేజీల్లో చదువుతున్న ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల విద్యార్థులు 83 మంది ఈ మోడల్ పరీక్షకు హాజరై తమ ప్రతిభను చాటుకున్నారు. బిఎన్ఆర్ ఎంసెట్ మోడల్ పరీక్ష నిర్వహించి మారుమూల ప్రాంత విద్యార్థులకు పరీక్షపై అవగాహన కల్పిండం ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు బిఎన్ఆర్ ని ఎంతగానో కొనియాడారు. ఈ మోడల్ పరీక్షకు అధిక సంఖ్యలో బైపీసీ గ్రూపు విద్యార్థినిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బిఎన్ఆర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు పరీక్షపై అవగాహన కల్పించి వారిలో ప్రతిభను ప్రోత్సహించేందుకు ఈ మోడల్ పీరక్షలు నిర్వహించామన్నారు. ఎంసెట్ పరీక్ష రాసే గ్రామీణ ఏజెన్సీ విద్యార్థులకు మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులలో మరింత పట్టు సాధించేలా ఈ పరీక్ష ఉపయోగ పడుతుందని తెలియజేశారు. ఇంకా ఎసెంట్ కోచింగ్ తీసుకోవాలనుకునే విద్యార్థులకు బ్రిలియంట్ ఎంసెట్ కోచింగ్ వారు ఎసెంట్ క్రాస్ కోర్స్ నిర్వహించనున్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోగలరని ఆయన తెలియజేశారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విజయం సాధించాలంటే విద్యార్థులు క్రమశిక్షనతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని, మీరంతా డాక్టర్లు, ఇంజనీర్లు అయి దేశానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆయన కోరారు. ఈ ఎంసెట్ మోడల్ పరీక్ష ఫలితాలను ఈనెల 12వ తేదీన తెలియజేస్తామని బీఎన్ఆర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యాసంస్థల అధ్యాపకులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చిన్నారి వైద్యానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే సండ్ర



**తల్లాడ, ఏప్రిల్ ౦౯, ప్రభాతవార్త :** మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో నాయిబ్రాహ్మణ నిరుపేద కుటుంబానికి చెందిన బేబి ఆద్య 5 సంవత్సరాల నుండి చెవుల వినికిడి సమస్యతో బాధపడుతూ వైద్యానికి ఆదుకోవాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యను సంప్రదించగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే సండ్ర హాస్పటల్ వైద్యులతో మాట్లాడి వైద్య ఖర్చుల ఎస్టిమేషన్‌ను తీసుకుని స్వయంగా హైద్రాబాద్ నందు ముఖ్యమంత్రి సహాయ నిధి కార్యాలయంకు తీసుకువెళ్ళి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎల్ఓసి స్కీమ్‌లో వైద్యానికి రూ. 7 లక్షలు మంజూరు చేయించి ఆదివారం స్వయంగా వారి ఇంటికి వెళ్ళి చిన్నారికి మంజూరు పత్రాన్ని అందజేసి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా సిఎం సహాయ నిధి పేద ప్రజలకు వరం లాంటిదని అన్నారు. ప్రత్యేక చొరవతో రూ. 7 లక్షలు ఎల్ఓసిను మంజూరు చేయించిన ఎమ్మెల్యే సండ్రకు చిన్నారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# ఈనెల 17 నుండి విద్యుత్ ఉద్యోగుల సమ్మె

**అశ్వారావుపేట టౌన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** పలు న్యాయబద్దమైన సమస్యల సాధనలో భాగంగా ఈనెల 17వ తేదీ నుండి విద్యుత్‌శాఖ సిబ్బంది సమ్మె చేస్తున్నట్లు సబ్ డివిజన్ జెఏసి నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం సమ్మెకు సంబంధించిన నోటీస్‌లను కార్యాలయాల వద్ద అంటించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ మాకు న్యాయబద్ధంగా నాలుగు సంవత్సరాలకు ఒకసారి రావల్సిన వేతన సవరణ రానందున గత సంవత్సరం నుండి ప్రభుత్వానికి, విద్యుత్ సంస్థ యాజమాన్యానికి పిఆర్‌సి ఇవ్వాలని కోరుతున్నా వారు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. మా సమస్యలపై ప్రభుత్వం, యాజమాన్యం స్పందించనందుకు గాను నిరసనగా మరో గత్యంతరం లేక మా హక్కుల సాదన కొరకు విద్యుత్ ఉద్యోగులు సమ్మెలో వెళ్ళేందుకు నిర్ణయించడం జరిగిందన్నారు. కావున విద్యుత్ వినియోగదారులకు, గ్రామ ప్రజలకు కరెంటు అసౌకర్యం కలిగిన దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వం, విద్యుత్ సంస్థ యాజమాన్యందేనని అన్నారు. కావున మాకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు.




ఈ కార్యక్రమంలో సిహెచ్ మోహన్‌రావు, రత్నాజీ, రామకృష్ణ, గంట వెంకటేశ్వరావు, ప్రసాద్, రామ్‌కుమార్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం యువశక్తి రాజకీయాలకు అతీతం

**కొత్తగూడెం టౌన్ ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో కొత్తగూడెం క్లబ్‌లో డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కొత్తగూడెం యువత శక్తి యంగ్ లీడర్స్ వర్క్ షాప్ కార్యక్రమంలో ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ గంపా నాగేశ్వరరావు నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా ప్రముఖ రాజకీయ విశ్లేషకులు ఎర్రబెల్లి రజినీకాంత్‌రావు, ముఖ్యఅతిథిగా డాక్టర్ గడల శ్రీనివాసరావు హాజరయ్యారు. డాక్టర్ గడల శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కొత్తగూడెం నా ఇల్లు ఇక్కడి ప్రజలే నా బంధువులు. మీ కుటుంబ సభ్యుల్లో ఒకడిగా నిత్యం మీకు సేవాలాందిస్తూనే ఉంటా. ప్రతీ ఒక్కరికి కూడు, గూడు, గుడ్డతోపాటు విద్య, ఆరోగ్యం, ఉపాధి, ఉజ్వల భవిష్యత్తుని నా ప్రాంత ప్రజలకు అందించటానికే జీఎస్ఆర్ ట్రస్ట్





స్థాపించాను, నన్ను ముందుండి నడిపిస్తూ నా వెంటే ఉన్న ప్రతీ ఒక్కరికి నేను తోడుగా ఉంటా. నన్ను నమ్ముకున్న నా వాళ్ళని నాయకులుగా చూడటమే నాకల. మన ప్రాంతంలోనీ యువత ప్రజాప్రతినిధులుగా యాదగటానికే ఈ రెండు రోజల యంగ్ లీడర్ వర్క్ షాప్ కొత్తగూడెం యువశక్తి కార్యక్రమానికి శ్రీకారాం చుట్టామని, రాజీకీయాలకు అతీతంగా ఈ ప్రాంతంలో ఉన్న యువతకు వ్యక్తిత్వ వికాసంతో పాటు నాయకత్వ లక్షణాలు నేర్పించడానికి గంపా నాగేశ్వరరావుతో పాటు ఎర్రబెల్లి రజినీకాంత్ తదితరులు విచ్చేసినందుకు మా ప్రాంత యువతీ, యువకుల తరపున, నా తరుపున వారికి ప్రత్యేక ధన్యవాదాములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అతిధిలుగా విచ్చేసిన గంపా నాగేశ్వరావు, ఎర్రబెల్లి రజినీకాంత్ వారి విశ్లేషణలు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# సండ్రకు కోట్లరూపాయల ఆస్తులెక్కడివి

**- ఓటుకు నోటులో దొరికి తెరాసలో చేరి అక్రమాలకు తెర**

**- పార్టీ 'బి'ఫాంపై పోటీచేసిన నాపై విమర్శలా**

**(ఎమ్మెల్యే సండ్ర' పై పిడమర్తి రవి ఘాటు విమర్శలు)**



**తల్లాడ,ఏప్రిల్౯ప్రభాతవార్త:** తెలంగాణ కోసం పోరాడి జైలుజీవితాలను గడిపి పార్టీకోసం పనిచేసిన తనపై ఓటుకునోటు కేసునుండి తప్పించుకునేందుకు తెదేపానుండి బిఆర్ఎస్‌లో చేరిన సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్రవెంకటవీరయ్య నాపై విమర్శలు చేయడం సిగ్గుచేటని మాజీ ఎస్సీకార్పోరేషన్‌ఛైర్మన్ పిడమర్తిరవి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జిఎన్ఆర్ గార్డెన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పిడమర్తి సండ్ర పై ఘాటైన విమర్శలు చేసారు. గత కొంతకాలంగా తనను ఓడిపోయి హైదరాబాద్‌కు పారిపోయావంటూ విమర్శలు చేస్తున్నారని, తాను ఉంటున్న హైదరాబాద్‌కు వస్తూ ఆయనేమి కార్యకలాపాలను చేస్తున్నాడో, ఆయన ఏమేమి అసాంఘీకకార్యకలాపాలు చేస్తున్నాడో తనకు తెలుసునన్నారు.తాను హైదరాబాద్‌కు వెళ్ళడం వలన సత్తుపల్లి ప్రజలకు మేలు జరుగుతుందని, తాను ఇంఛార్జ్‌గా ఉన్న కాలంలో ప్రజలకు సేవ చేసినానని, నేడు నియోజకవర్గంలో ఉన్న అధికారులు,నాయకులు ఏవిధంగా ఆందోళనలో ఉన్నారో తెలుస్తోందన్నారు. నియోజకవర్గంలో బిఆర్ఎస్‌కోసం పనిచేసిన కార్యకర్తలను, నాయకులను , బిఆర్ఎస్ బిఫాంపై పోటీచేసిన తనకు అండగా నిలిచిన వారిని నీవు ఏవిధంగా కనీసం సభ్యత్వం కూడా ఇవ్వకుండా వేధింపులకు గురిచేస్తున్నావో తెలుసునన్నారు. 2009లో ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భంలో నీకున్న ఆస్తులేంటో ప్రస్తుతం నీకున్న ఆస్తుల విలువేంటో,ఎక్కడెక్కడ నీకు కోట్లరూపాయల ఆస్తులు ఉన్నాయో తనకు తెలుసునన్నారు. తాను నిజాయితీగా బిఆర్ఎస్ పార్టీ బిఫాంతో సత్తుపల్లిలో పోటీచేసినానని, ఎవరినీ ప్రలోభాలకు గురిచేయలేదని, ఇబ్బందులు పెట్టలేదన్నారు. బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా, సిఎంకు వ్యతిరేకంగా కార్యకలాపాలు చేసిన సండ్ర బిఆర్ఎస్‌లో చేరిన తరువాత తనను వ్యక్తిగతంగా విమర్శలు చేయడం, దమ్ముందా చూసుకుందాం రా అంటూ మాట్లాడడం చేస్తున్నాడని, తనకు దమ్ముధైర్యం ఉందని, వ్యక్తిగతంగా నీవేంటో,నేనేంటో తేల్చుకుందామని సవాల్‌చేసారు. నేను నిజాయితీగా తెలంగాణ కోసం కొట్లాడినానని, నాకు టిఆర్ఎస్‌పార్టీ ఆదరించి సత్తుపల్లిలో పోటీచేసేందుకు అవకాశం ఇచ్చిందన్నారు. తాను పార్టీని నమ్ముకుని పనిచేస్తున్నానని, ఆయనలాగా నమ్మిన పార్టీని, ఓట్లేసి గెలిపించిన పార్టీని ప్రజలను మోసం చేసి రాజకీయప్రయోజనాలను ఆశించి పార్టీలు మారలేదన్నారు. పార్టీలో సముచిత స్థానంలో ఉండాల్సిన తమను పక్కనపెట్టి తెలంగాణాను వ్యతిరేకించిన నీవు,ప్రజాస్వామ్యపరంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని కూల్చేందుకు డబ్బుసంచులతో ప్రయత్నించి పట్టుపడిన నీవు ఈరోజు గులాబీ కండువా నీడనచేరి అధికారం అనుభవిస్తూ చేస్తున్న పనులేంటో సత్తుపల్లి ప్రజలకు తెలుసన్నారు. తనపట్ల వ్యక్తిగత విమర్శలకు దిగడం కాని, అసంబద్దమైన ఆరోపనలు చేస్తే నీబండారం ఆధారాలతో సహా బయటపెడతానని పిడమర్తి ఎమ్మెల్యే సండ్రను హెచ్చరించారు. ఈ సమావేశంలో నారపోగువెంకట్, యరమలవెంకటేశ్వరరెడ్డి, గోపిశెట్టివెంకటేశ్వర్లు, గణేశులరవి,తూము వెంకటనారాయణ, తుమ్మలపల్లిరమేష్, ఎర్రినర్సింహారావు, గొడుగునూరిలక్ష్మీరెడ్డి, పగడాలలచ్చిరెడ్డి, షేక్‌యాకూబ్‌పాషా, మాగంటిశ్రీను, పోట్రుశ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఓసీ సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో

# సేవకులకు అవార్డుల ప్రధానం

**భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:** భద్రాచలంలో రాఘవ నిలయం నందు జరిగినటువంటి కార్యక్రమం ఓసీ సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకలో వివిధ రంగాలలో అత్యున్నతమైన సేవలందించినటువంటి 40 మందికి ఉగాది పురస్కారాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమం భద్రాచలం పట్టణ ప్రముఖులు సంఘ సేవకులు ఎల్ఎన్.గాధె మాధవరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఓసీ సంఘర్షణ సమితి అధ్యక్షులు సదాశివరెడ్డి నేతృత్వంలో వివిధ రంగాలలో ప్రతిభావంతులైనటువంటి వారిని గుర్తించి వారికి సేవా రత్న, విద్యారత్న, న్యాయవాదిరత్న, ఉన్నత సేవా రత్న, జ్ఞాన రత్న అవార్డులను అందించారు. ఈ సందర్భంగా వారి వారి సేవలను గుర్తిస్తూ వారిని ఆదర్శంగా తీసుకొని మిగతావారు కూడా ఇటువంటి సేవలు అందించాలని అధ్యక్షత వహించిన గాదె మాధవరెడ్డి పిలుపునిచ్చారు. సదాశివరెడ్డి మాట్లాడుతూ.. ఈ 10 సంవత్సరాలలో ఎన్నో రంగాలలో మంచి మంచి సేవా కార్యక్రమాలు చేసినటువంటి వారిని గుర్తించి మా సంస్థ ద్వారా సత్కారాలు ఇస్తూ వచ్చామని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించే ముందు సీతారాముల వారి పాటలు అలరించి కార్యక్రమాన్ని మొదలుపట్టారు. అదేవిధంగా అవార్డు తీసుకున్న వారు, వారి అనుభవాలన్నీ తెలియజేశారు. ఓసీ సంఘర్షణ సమితి 10వ వార్షికోత్సవం భద్రాచంలో జరుపుకోవడం చాలా సంతోషమని వక్తలు అభిప్రాయపడ్డారు. పాకల దుర్గాప్రసాద్, మంజునాధ రెడ్డి, న్యాయవాది శ్రీదేవిరెడ్డి, సానికొమ్ము శంకర్‌రెడ్డి, ఎస్‌కే.అజీమ్, మస్కట్ నదీమ్, చారుగుల్ల శ్రీనివాస్, సింగర్ వాణిరామ్, పెద్దిరాజు, రామలక్ష్మి, చంద్రం రామావజ్జుల రవికుమార్, బిపిఎల్ కాంట్రాక్టర్ రఫీ, సన్మాన గ్రహీతలు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.



# మళ్ళీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే

-పాలేరు గడ్డ పై గులాబి జండా ఎగరాలి-ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ -ప్రజల ఆశీస్తులు ఎల్లప్పుడు ఉండాలి-ఎమ్మెల్యే కందాళ











*నేలకొండపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:*

రాష్ట్రంలో మళ్ళీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, మూడవ సారి కూడా మళ్ళీ విజయం సాధిస్తామని, ముఖ్యమంత్రి కేసిఆర్‌ను మంచి మనస్సుతో ప్రజలు ఆశీర్వదించాలని బిఆర్ఎస్ పార్లమెంటరీ నాయకుడు, ఖమ్మం ఎంపి నామా నాగేశ్వరరావు వెల్లడించారు. ఆదివారం నేలకొండపలి ్ల లోని వ్యవసాయ మార్కెట్ ఆవరణ నందు మండల బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. తొలుత ఈ సమ్మేళనం సభలో ముఖ్యమంత్రి కేసిఆర్‌సంధేశాన్ని మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య చదివి వినిపించారు. ఆతర్వాత ఎంపి నామా నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోడి పర్యటనా కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించలేదని, ఆహ్వాన పత్రంలో తన పేరు లేదని, తెలంగాణ బిడ్డలు అంటే బిజేపికి అలుసయ్యిందని ఆయన విమర్శించారు. ఒక్క వందేభారత్ రైలుకు ఎన్ని సార్లు జండా ఊపుతారని ఆయన అన్నారు. తెలంగాణ సొమ్ముతో కేంద్రం కులుకుతోందని ఆయన ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రాల నుంచి రూ.30 కోట్లు తీసుకుని మీరిచ్చింది ఎంత అని ఆయన క్రేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వెనకబడిన జిల్లాలకు ఇచ్చే రూ.1350 కోట్లు న్యాయమైన సొమ్ము కూడా మన రాష్ట్రానికి ఇవ్వడం లేదని ఆయన చెప్పారు. కోదాడ-కొరివి నేషనల్ హైవే రోడ్డు కోసం తానే ఎంతగానో ప్రయత్నం చేసి సాధించానని ఆయన చెప్పారు. ప్రజలకు చెప్పిన దాని కంటే ఎక్కవ అభివృద్ధి పనులు చేసామని ఆయన చెప్పారు. పేదలకు ఇళ్ళు కూడా వస్తాయని, మళ్ళీ తనను, ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డిని ప్రజలు ఆశీర్వదించాలని ఆయన చెప్పారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ ప్రజల అందరి సహకారంతో పాలేరు గడ్డ పై గులాబి జండా ఎగరాలని ఆయన చెప్పారు. ఉపాన్యాసాలు కాదు గులాబి జండా ఎగరేసే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని ఆయన చెప్పారు. త్వరలో జరిగే కురుక్షేత్ర యుద్దానికి మనమేమి చెయ్యాలో చర్చించుకోవాలని ఆయన చెప్పారు. అందరం గులాబి పార్టీ కోసమే పని చేస్తున్నామని చెప్పారు. స్దానిక సంస్దల ఎమ్మెల్సీ ఎన్నికలలో తన కోసం ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి కష్టపడి పని చేసారని, రుణాన్ని తీర్చుకోవాలని ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతనే రాష్ట్రం అభివృద్ధి జరిగిందని ఆయన చెప్పారు. ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి తప్ప మిగిలిన ప్రజాప్రతినిధులు అందరూ టిఆర్ఎస్ బిఫారం పై గెల్చిన వారేనని ఆయన చెప్పారు. చేసిన అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం చేసిన కృషిని పార్టీ నాయకులు ప్రజల వద్దకు వెళ్ళి వివరించి చెప్పి చైతన్య పర్చి వారి మనస్సులను గెలవాలని ఆయన చెప్పారు. చేసిన అభివృద్ధి పనులు చెప్పకోవాలని, ప్రతి గ్రామంలో అభివృద్ధి పనుల ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు చెప్పాలన్నారు. సిట్టింగులకు సీట్లు ఇస్తామని ముఖ్యమంత్రి కేసిఆర్ చెప్పారని, సీట్ల విషయమై పార్టీ శ్రేణులు చర్చ చేయనవసరం లేదన్నారు. పెద్ద పెద్ద ఫ్లెక్సీలు పెడితే ఎవ్వరూ నాయకులు కారని, ప్రజల మనస్సుల్లో స్దానం పొందాలని ఆయన చెప్పారు. ఫ్లెక్సీ రాజకీయాలు మానుకుని జనం గుండెలలో ఉండాలన్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఉంటూ ముఖ్యమంత్రి పై తప్పుడుగా మాట్లాడే వారిని గట్టిగా నిలదీయాలని ఆయన చెప్పారు. ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి తమకు రోల్‌మోడల్ అని చెప్పారు. ముఖ్యమంత్రి కేసిఆర్ చేసిన అభివృద్ధి పనుల పై జనంలో ఆలోచన రేకెత్తించాలని ఆయన చెప్పారు. పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి మాట్లాడుతూ మనసున్న మంచి మనిషి ముఖ్యమంత్రి కేసిఆర్ అని ఆయన కొనియాడారు. ప్రజలు అడిగినవి, అడగనివి అన్ని అభివృద్ధి పనులు చేస్తున్న మనస్సు ఉన్న మంచి మనిషి కేసిఆర్ అని ఆయన చెప్పారు. మానవ సంభందాలు గొప్పవని, అందరూ అందరితో మంచిగా ఉండాలన్నారు. పాలేరు రిజర్వాయర్ నుంచి పాలేరు పాత కాలువకు నీరు సరఫరా విషయమై ప్రధమ ప్రాధాన్యత ఇస్తున్నానని ఆయన చెప్పారు. తన సొంత నిధులతో రైతుల కోసం రోడ్లు వేయించానన్నారు. అవకాశం ఉనంత మేరకు ప్రజలకు సేవ చేస్తానని ఆయన చెప్పారు. అందరికి అండగా ఉంటానని ఆయన చెప్పారు. గ్రామాలలో ఏమైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే రాభోయే రోజులలో వంద శాతం పూర్తి చేస్తానని ఆయన చెప్పారు. ప్రజలు అందరి ఆశీస్సులు తనకు ఎల్లప్పుడు ఉండాలని ఆయన కోరారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో బిఆర్ఎస్ జిల్లా ఇంచార్జ్, ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డి, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపల్లి ఎంపిపి వజ్జా రమ్య, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, పైనంపల్లి, నేలకొండపల్లి, నాచేపల్లి పిఏసిఎస్ చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, ఎంపిటిసి మెంబర్‌లు శీలం వెంకటలక్ష్మి, మేళ్ళచెరువు అరుణ, కనమర్లపూడి పుష్పలత, మంగాపురంతండా గ్రామ సర్పంచ్ భూక్య సుధాకర్, నాచేపల్లి గ్రామ సర్పంచ్ మందడపు రాజేష్, ఆచార్లగూడెం గ్రామ సర్పంచ్ రేగూరి శ్రావణ్‌కుమార్, రాజారామ్‌పేట గ్రామ సర్పంచ్ కుండా ధనలక్ష్మి, మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, స్దానిక దేవాలయాల చైర్మన్‌లు రాయపూడి శ్రీనివాసరావు, రాజపుత్ర శ్రీనివాససింగ్, కూరాకుల నాగేశ్వరరావు, బాజా నాగేశ్వరరావు, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, స్దానిక పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, కుండా శ్రీనివాసరావు, నల్లాని మల్లిఖార్జునరావు, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, కనమర్లపూడి రాము, కొండా కనకప్రసాదు, పగిడికత్తుల రాంబాబు, బచ్చలకూరి శ్రీనివాసరావు, డేగల నర్సింహరావు, సమ్మద్, బాణోత్ శంకర్, నేరెళ్ళ నర్సింహరావు, కందరబోయిన భానుప్రసాదు, సూరేపల్లి వేణునాథం , పెద్దపాక వెంకటేశ్వర్లు,

పాపినేని వెంకటనారాయణ, పిన్నబోయిన కోటేశ్వరరావు, బొలికొండ వెంకటనారాయణ, సామాల కోటేశ్వరరావు, మాదాసు ఆదాం, కూసుమంచి, తిరుమలాయపాలెం, ఖమ్మం రూరల్ మండలాల జెడ్పీటిసి మెంబర్‌లు, ఎంపిపిలు, ఆయా మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## స్వయంభు శివలింగమును దర్శించుకున్న ఆర్డీవో వెంకారెడ్డి దంపతులు

*మేళ్ళచెరువు ఏప్రిల్ 9 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామవారి ఆలయంలో వేంచేసియున్న స్వయంభు శివలింగమును ఆదివారం హుజూర్‌నగర్ ఆర్డీవో వెంకారెడ్డి దంపతులు దర్శించుకున్నారు. మహనా ్యసరుద్రాభిషేకములు, పంచామృతాభిషేకములు, హారతుల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ మర్యాదలతో ఆర్డీవో దంపతులను ఆశీర్వదించి సత్కరించారు. ఈ కార ్యక్రమాలలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి,మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ గార్లపాటి వాసుదేవరావు, కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డితోపాటు పలువురు పాల్గొన్నారు.






## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

*నేలకొండపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:*



సిపిఎం సీనియర్ నాయకుడు అమరజీవి నూతక్కి గంగాధరరావు సేవా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రావెళ్ళ భవన్ నందు నిర్వహించిన ఉచిత వైద్య శిభిరం విజయవంతమైంది. ఈ వైద్య శిభిరంలో బిపి, షుగర్‌తో పాటు సాధారణ జబ్బులకు గాను 96 మంది రోగులకు వైద్య పరీక్షలు జరిపి ఉచితంగా మందులను పంపిణీ చేసారు. ఈ వైద్య శిభిరంలో ఖమ్మంకు చెందిన డాక్టర్ కొల్లి అనుదీప్, గ్రామీణ వైద్యులు బి.నాగేశ్వరరావు, కే.శ్రీనివాస్, తానీషా పాల్గొని రోగులకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో నూతక్కి గంగాధరరావు సేవా కమిటీ నిర్వాహకులు ఏటుకూరి రామారావు, వల్లంచెట్ల భాస్కరరావు, మంకెనపల్లి పర్సింహరావు, పి.భాస్కరరావు, కోదండరామారావు, సామాల మల్లిఖార్జునరావు, బి.బాబూరావు, నూతక్కి గంగాధరరావు కుమార్తె ఉజ్వల తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



*నేలకొండపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:*

నిరుద్యోగుల పట్ల రాష్ట్ర బిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరిస్తోన్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ వైఎస్సార్‌టిపి మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివార ం పిఎస్సార్ సెంటర్ నందు ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారు నినాధాలు చేసారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌టిపి అధినేత వైఎస్ షర్మిల పాలేరు నియోజకవర్గం వ్యక్తిగత సహయకుడు నంద్యాల రవీందర్‌రెడ్డి, విగ్రహాల పరిరక్షణ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు నీలం రమేష్, జిల్లా కార్యదర్శి కొత్త బాలాజీరావు, పాలేరు నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుపులేటి సైదులు, మండల కమిటీ అధ్యక్షుడు రూప్లా నాయక్, వైఎస్సార్‌టిపి నాయకులు బోయిన ఉపేందర్, చిట్యాల సైదాబాబు, వల్లూరి సత్యనారాయణ, వైవి రెడ్డి, అన్నాబత్తుల కృష్ణ, బత్తిని యాలాద్రి, ఆలేటి రాములు, నరసింహరావు, చారీ, శ్రీను, రమేష్, నాగేశ్వరరావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఅర్ఎస్ సమ్మేళనం విజయవంతంపై కృతజ్ఞతలు



*హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 9:*

బీఅర్ఎస్ పార్టీ సమ్మేళనం విజయవంతంపై ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలను తెలుపుతున్నట్లు హాలియా మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, అనుముల మండల పార్టీ అధ్యక్షుల కూరాకులు వెంకటేశ్వర్లు తెలిపారు. అదివారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించిన బీఅర్ఎస్ సమ్మేళనాలకు మండే ఎండలను సైతం లెక్క చేయకుండా విజయవంతం చేసిన ప్రజలకు బీఅర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలను తెలియజేశారు. కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు జటావత్ రవినాయక్, పిడిగం నాగయ్య, తాటి సత్యపాల్, బహునూతల నరేందర్, పగిళ్ల సైదులు, నిడమనూరు ఎంపీపీ సలహాదారులు బొల్లం రవియాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ కామెర్ల జానయ్య, సురభి రాంబాబు, దొరేపల్లి వెంకన్న పాల్గొన్నారు.




# ప్రభుత్వ విప్ రేగా జన్మదిన వేడుకలు

## -ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, రొట్టెలు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్09:*

ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పుట్టిన రోజు వేడుకలను మణుగూరులో ఘనంగా నిర్వహించారు. మండల, పట్టణ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, పలు సంఘాల నాయకులు ప్రభుత్వ విప్ రేగా కాంతారావును మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్పగుచ్చాలు అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు రోగులకు పండ్లు, రొట్టెలు అందజేశారు. తొలుత ప్రభుత్వ విప్ రేగా కాంతారావుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన తర్వాత పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం బాల వెలుగు పాఠశాలలో విద్యార్థులకు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఆర్.వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షులు అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, తుంగల చంద్రకళ, కత్తి రాము, ముద్దంగుల కృష్ణ, ఆవుల నర్సింహారావు, బర్మావత్ నర్సింహారావు, హర్షవర్ధన్, రాంబాబు, కృష్ణ, శ్రీను, శబాన తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానం చేయడం అభినందనీయం: ఎమ్మెల్యే రేగా

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్09:*

ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచేందుకు రక్తదానం చేయడం అభినందనీయమని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం పట్టణంలోని పూలమార్కెట్ సెంటర్ నందు భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం, యువజన విభాగం, ఓబీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరం ప్రారంభించి మాట్లాడారు. తన పుట్టిన రోజును పురస్కరించుకుని మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం, రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించడం సంతోషంగా ఉందన్నారు. తన పుట్టిన రోజు సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం, చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## వృద్ధులకు పాలు,పండ్లు పంపిణీ



*అశ్వాపురం,ఏప్రిల్09,ప్రభాతవార్త.*

ఏఐటీయూసీ మండల నాయకుడు,సీనియర్ తాపీమేస్త్రీ బొజ్జ కోటేశ్వరరావు మరణం కార్మికలోకానికి తీరనిలోటని సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు బొల్లోజు అయోధ్య అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాళహస్తి వద్ద శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన బొజ్జ పార్థివదేహాన్ని చవిటిగూడెం తరలించగా, శనివారం సీపీఐ,ఏఐటీయూసీ నాయకులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు కమటం వెంకటేశ్వరరావు, నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, అశ్వాపురం మండల కార్యదర్శి అనంతనేని సురేష్, సహాయ కార్యదర్శి దంతాల జగదీష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, మేలాపురం సురేందర్‌రెడ్డి, రాయపూడి రాజేష్, ఈనపెల్లి పవన్‌సాయి, ముత్తబోయిన వెంకటేశ్వర్లు, అక్కినపల్లి నాగేంద్రబాబు, మద్దుశెట్టి నర్సింహారావు, నాగేశ్వరరావు, తాపీమేస్త్రీలు చించు వీరాలు, సర్వ కృష్ణ, వసుల ప్రభాకర్, భాగవతపు సతీష్, బోళ్ల రమణయ్య, వీరబోయిన జయంతి, అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆయకట్టులో ముమ్మరంగా వరికోతలు

*నేరేడుచర్లరూరల్ ఏప్రిల్ 9 ప్రభాతవార్త*

నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోని పలు గ్రామాలలో ముమ్మరంగా రబీ వరిపంట కోతలు కొనసాగుతున్నాయి. వ్యవసాయ కూలీల కొరత వలన వరికోత యంత్రాలను ఉపయోగించి వరిపంటను కోస్తున్నారు. వరి కోత యంత్రాలతో కోసిన పచ్చి ధాన్యాన్ని మిర్యాల గూడ పట్టణంలోని బాయిల్డ్ రైస్‌మిల్లులకు రైతులు తరలిస్తున్నారు.

## బాధిత కుటుంబానికి ప్రిన్స్‌పాల్ చేయూత



*అశ్వాపురం,ఏప్రిల్08,ప్రభాతవార్త.*

అమ్మగారిపల్లి పంచాయతీలోని అఖుశక్తినగర్‌కు చెందిన బింగి వెంకటేశ్వర్లు పూరిల్లు శుక్రవారం రాత్రి అగ్నికి ఆహుతి కావడంతో, శనివారం అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ నలగట్ల సత్యప్రకాష్ నిరాశ్రయులను పరామర్శించి నిత్యావసర వస్తువులు, ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు బాధిత కుటుంబసభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా విప్ రేగా జన్మదిన వేడుకలు

*కరకగూడెం,ప్రభాతవార్త:*



ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు జన్మదిన వేడుకలను కరకగూడెం మండలంలోని కుర్నవెల్లి గ్రామంలో ఆయన స్వగృహం నందు ఆదివారం బిఆర్ఎస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయనకు శాలువా కప్పి సత్కరించారు..

## పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి



*పినపాక ప్రభాతవార్త:*

మండల పరిధిలోని 23 గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం మాట్లాడుతూ.. భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు పొదెం వీరయ్య ఆదేశాల మేరకు మండలంలోని 23 గ్రామపంచాయతీలో శనివారం గ్రామకమిటీలు నిర్వహించటం జరిగిందని ఆయన అన్నారు. అదేవిధంగా రానున్న సార్వత్రిక ఎన్నికలలో క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని, దానికోసం ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు కృషి చేయాలని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో రాష్ట్రంలో ఉన్న బిజెపి, టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాలు చేవడుతున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై ప్రజలకు అవగాహక కల్పించాలని కోరారు. జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య, రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, అడుగుజాడల్లో ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు నడిచి రాబోయే ఎన్నికల్లో పార్టీని గెలిపించడానికి కృషి చేయాలని పిలుపుని కోరారు. ఈ కార్యక్రమంలో యాలం బుజ్జిబాబు, సమ్మయ్య, సత్యనారాయణ, ప్రవీణ్, వినోద్, వెంకటేశ్వర్లు, రామారావు, దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు భవిష్యత్తు లేకుండా చేయడమే ఆ పార్టీల పని



*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్09:*

నిరుద్యోగులకు భవిష్యత్తు లేకుండా చేయడమే బీఆర్ఎస్, బీజేపీ పని అని ఆ రెండు పార్టీలు పేపర్ లీకేజీతో రాజకీయంగా పబ్బం గడుపుకుంటున్నాయని బీఎస్పీ జిల్లా ఇంచార్జి నల్లగట్ల రఘు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు బీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బీసీ, ఎస్సీ, మైనార్టీ కులాలకు రాజ్యాంగ పరంగా ఉన్న ఉద్యోగ అవకాశాలు లేకుండా చేయడం కోసమే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పని చేస్తున్నాయని అన్నారు. ఉద్యోగ హక్కులు లేకుండా బీజేపీ, బీఆర్ఎస్ ఆడుతున్న డ్రామాను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. బహుజన కులాలు అందరూ ఏకమై రాజ్యాధి కోసం కలిసి పని చేయాలన్నారు. ఈ సమావేశంలో బీఎస్పీ నాయకులు పాక వెంకటేశ్వర్లు, ఈసంపల్లి శివ, పీకా మల్లేష్, కుమార్, శ్రీను, యేసు పాల్గొన్నారు.

## బూరుగడ్డ ఆలయంలో ఘనంగా బ్రహ్మోత్సవాలు

*హుజూర్‌నగర్‌రూరల్ ఏప్రిల్ 9 ప్రభాతవార్త*

మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామిదేవస్థానంలోఆదివారం ఉదయం బాలభోగం, తీర్థప్రసాదగోష్టి, నిత్యహోమం, మహాపూర్ణాహుతి, శ్రీశాల్మలీకంద గోదాదేవి సన్నిధిలో నవకలశస్నపనము, అభిషేకం, అర్చనలు, చక్రస్నానం ,(హనుమంతసేవ), వసంతోత్సవము, ఆరగింపు, వ, తీర్థప్రసాదగోష్టి జరిగినవి. తదుపరి సాయంత్రం శ్రీపుష్పయాగం, దేవతాహ్వానం, ద్వాదశ ఆరాధనలు, సప్తవరణం, దోపోత్సవం, (తిరుమంగయాల్వార్ వైభవం), ధ్వజపట అవరోహణ, ఉద్వాసన, ఆరగింపు, మంగళశాసనము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఎం.పి.లక్ష్మణ్‌రావు, ఆలయచైర్మన్ గండు సైదులు, ధర్మకర్తల మండలిసభ్యులు బండి పవన్‌కుమార్, ఆకుల గురవయ్య, గువ్వల రామకృష్ణ, ప్రొద్దనబోయిన మట్టపల్లి, సురభి కుశేలు, నందిగామ అంజమ్మ, ముడుంబై శ్రీనివాసాచార్యులు, సింగరాచార్యులు పాల్గొన్నారు.

# ఎల్లన్న విజ్ఞాన కేంద్ర భవన దురాక్రమణకు ప్రయత్నాన్ని ఖండించండి

## విలేకరుల సమావేశంలో ప్రజాపంథా నాయకులు



*ఇల్లెందు/ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :*
ఇల్లెందు ప్రాంతంలో ప్రజాపంథా పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేసిన నాయకులలో చంద్ర కృష్ణమూర్తి (ఎల్లన్న) అగ్రగన్యుడని, ఆయన ప్రజాపంథా ఉద్యమ రక్షణ కోసం విచ్చిన శక్తులను అడ్డుకున్నారని ప్రజాపంథా రాష్ట్ర నాయకుడు, ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య తెలిపారు. ఇల్లెందులో ఆదివారం ఆపార్టీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రజాపంథా ఉద్యమ రక్షణ కోసం విచ్చిన్న శక్తులను అడ్డుకోవడం కోసం 1996 జూన్ 23న పాకాల కొత్తగూడెం లడాయిగడ్డ వద్ద జరిగిన పోలీస్ ఎన్‌కౌంటర్లో అమరుడయ్యాడని తెలిపారు. ఆయన జ్ఞాపకార్థం ఆనాటి ప్రజా పంథా నాయకత్వం చంద్ర కృష్ణమూర్తి మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి ప్రజల సహకారంతో ఇల్లెందులోని ఆమ్‌బజార్‌లో నిర్మాణం చేసిందని వివరించారు. ఎల్లన్న మరణం తర్వాత సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పేరును మార్చి సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీగా కొనసాగిందన్నారు. న్యూడెమోక్రసీలో అతివాద, వాగాడంబరం, మిత వాద, అవకాశవాద, విధానాలు, మూఠాతత్వం, అరాచకత్వం పెచ్చురిల్లిందని ఆ విధానాలకు వ్యతిరేకంగా అంతరంగికంగా పోరాడుతున్న నాయకత్వాన్ని ఎలిమినేట్ చేయడం, అనేక సంవత్సరాల నుంచి ఆర్థికంగా నిర్మాణ పరంగా వేధించడం లాంటి చర్యలకు పాల్పడుతు వచ్చారని ఆరోపించారు. ఈ వేధింపులకు గురైన నాయకత్వం అంతా ఇల్లెందు ఉద్యమంలో ఎల్లన్న విజ్ఞాన కేంద్రం నిర్మాణంలో కీలకపాత్ర పోషించిన సీనియర్ నాయకులే ఉన్నారని తెలిపారు. విసిగి వేసారిన ఈ నాయకత్వం గత ఏడాది ఫిబ్రవరి 22న న్యూడెమోక్రసీతో వీడి ఎల్లన్న మరణం నాటికి కొనసాగిన సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీని నిర్మాణం చేసుకున్నామని తెలిపారు. న్యూడెమోక్రసీలో కొనసాగే సమయంలో ఆఫీసుకు రానివ్వకుండా తాళ్లాలు వేయడం, గుమ్మడి నర్సయ్యను అడగకుండా జీపు తాళాలు తుపాకుల నాగేశ్వరరావు కంట్రోల్‌లో పెట్టుకొని ఇవ్వకుండా చీలిక తర్వాత పాత ఆఫీసుకు అసలు రాకుండా తాళాలు వేశారని తెలిపారు. వాస్తవానికి పాత ఆఫీసుపై చట్టపరంగా వారికి ఎలాంటి హక్కులు లేకపోయినా వేధించారని ఆరోపించారు. సంవత్సర కాలంగా గుమ్మడి నర్సయ్య, చంద్ర అరుణలు రోడ్డు మీదే కూర్చో వలసి వచ్చిందని వివరించారు. చట్టపరంగా హక్కులు కలిగి ఉండీ కూడా ఓపికను, సహనాన్ని పాటిస్తూ వచ్చామని, ఎల్లన్న విజ్ఞాన భవనం ట్రస్ట్‌లో న్యూడెమోక్రసీకి సంబంధించిన ఏ ఒక్క పేరు కూడా లేదని, ట్రస్టులో కొనసాగుతున్న వారంతా సీనియర్‌నాయకులు నేడు ప్రజాపంథాలో కొనసాగుతున్నారని తెలిపారు. చట్టపరమైన సంపూర్ణ హక్కులు కలిగిన ఆము ప్రజల సహకారంతో అసంపూర్తి పనులు పూర్తి చేసి ప్రజా ఉద్యమాలకు కేంద్రంగా రూపుదిద్దుతున్నామని తెలిపారు. భవనం కింద భాగమంతా దాదాపుగా పనులు పూర్తయ్యాని, ఈ ట్రస్ట్‌పై వారికి ఎలాంటి హక్కులు లేకపోయినా ఆక్రమించుకొని పాత కార్యాలయంలో తిష్టవేసి కూర్చున్నారని, మళ్లీ ఎల్లన్న విజ్ఞాన కేంద్రం ప్రారంభం పేరుతో ఆక్రమణకు పూనుకున్నారని తెలిపారు. ఈనెల 8న అర్ధరాత్రి సమయంలో ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్, గుండాల, పాలేరు, పాల్వంచ తదితర ప్రాంతాల ఉంచి కేడర్‌ను తరలించారని ఆరోపించారు. విచ్చలవిడిగా జెండాలు, తోరణాలు కట్టి భయంకరమైన అరుపులతో భయానక పరిస్థితిని సృష్టించారన్నారు. అక్కడే ఉన్న తమ నాయకులు యాకూబ్ షావలి, పాయం వెంకన్నలను దుర్భాషలాడుతూ బెధిరింపులకు గురి చేశారని ఆరోపించారు. ఎల్లన్న విజ్ఞాన కేంద్రం ప్రారంభోత్సవం ఉందని, జెండా ఎగరేస్తున్నామన్న పేరుతో ముందే పోలీసులకు తప్పుడు సమాచారం ఇచ్చారని తెలిపారు. న్యూడెమోక్రసీ నాయకుల విధానాలు ప్రజలు గమనిస్తున్నారని, గొడవ జరుగుతున్న క్రమంలో పోలీసులు రంగ ప్రవేశంతో వివాదం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లుందని తెలిపారు. ఎలాంటి హక్కులు లేకుండా దాడికి పాల్పడిన వారిని వదిలేసి ట్రస్ట్ ఛైర్మన్ రాయల చంద్రశేఖర్, కార్యదర్శి, కోశాధికారి అయిన చంద్ర కృష్ణమూర్తి (ఎల్లన్న) సహచరి చంద్ర అరుణ, వైస్ ఛైర్మన్ గుమ్మడి నర్సయ్యలపై పోలీసులు కేసులు పెట్టడం అప్రజాస్వామ్య చర్యకు నిదర్శనమన్నారు. దీనిని ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని కోరారు. విలేకరుల సమావేశంలో ప్రజాపంథా నాయకులు కెచ్చల రంగారెడ్డి, చంద్ర అరుణ, నాయిని రాజు, ఆజాద్, బుర్ర వెంకన్న, కెచ్చల కల్పన, కాంపాటి పృధ్వి, యాకూబ్ షావలి, వాంకుడోత్ అజయ్, ఈసం శంకర్, పూనెం కుమార్‌లు పాల్గొన్నారు.

# చర్చల ద్వారానే కార్యాలయాల సమస్యను పరిష్కరించుకోవాలి

## విలేకరుల సమావేశంలో ఎన్డీ నేత మధు



*ఇల్లెందు/ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :*
సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నుంచి పోటు రంగారావు నాయకత్వంలో పార్టీని చీల్చారని, ఈ చీలికకు న్యూడెమోక్రసీ వ్యతిరేకమని పార్టీకి ఉన్న కార్యాలయాల సమస్య చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు తెలిపారు. ఆదివారం ఇల్లెందులోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చీలిన మరుసటి రోజే ప్రజాపంథాకు తమ పార్టీ రాష్ట్ర కమిటీ నుంచి ముగ్గురుని ప్రతినిధి వర్గంగా పంపామని, పోటు రంగారావు ముందు మూడు ప్రతిపాదనలు పెట్టామని తెలిపారు. పార్టీ చీలిక వద్దని, సమస్యల్ని అంతర్గతంగా పరిష్కరించుకుందామని, చీలిక జరిగితే ప్రజాసంఘాలైన కలిసి కొనసాగిద్దామని, కార్యాలయాలను చర్చల ద్వారా పరిష్కరించుకుందామని తెలిపామన్నారు. తాము చర్చలకు ఎప్పుడూ సిద్ధమని తెలిపినా, ప్రజాపంథా నాయకత్వం నాన్చుతూ వచ్చారని తెలిపారు. ఖమ్మం కేంద్రంగా రెండు కార్యాలయాలు ఉంటే ఒకటి ప్రజాపంథాకు, మరొకటి న్యూడెమోక్రసీకి ఇవ్వాలని ప్రతిపాదించినా, రెండు వారే స్వాధీన పర్చుకొని ఒకటి అద్దెకు ఇచ్చారని ఆరోపించారు. ఇల్లెందులో అమరుడు చంద్ర కృష్ణమూర్తి (ఎల్లన్న) విజ్ఞాన కేంద్ర నిర్మాణం సమిష్టిగా చేశామని తెలిపారు. పార్టి విడిపోయాక వారి వైపు ఉన్న వారిని సభ్యులుగా చేర్చి ట్రస్టుగా ఏర్పాటు చేసుకున్నారని అది అనైతిక పద్ధతని మధు తెలిపారు. మరమ్మతుల పేరుతో ఆక్రమించడం సరికాదని పనులను నిలిపి వేయాలని తెలిపినా, పూర్తి చేసి ఇప్పుడు ఆఫీసు మొత్తం తమదేనని అంటున్నారని తెలిపారు. పాత ఆఫీసు శిథిలమై పోయిందని ఇందులో ఉండలేని పరిస్థితి ఏర్పడిందని పై హాల్లో తాము ఉంటామని ప్రకటించామని, అందుకోసమే డెకరేషన్ చేసుకున్నామని తెలిపారు. పోటు రంగారావు సలహాతో రాయల చంద్రశేఖర్ నాయకత్వంలో మేము ఎత్తిన జెండాను తొలగించారని ఎల్లన్న ఫోటో ఉన్న తోరణాలను కూడా చించి వేశారని ఆరోపించారు. న్యూడెమోక్రసీ నాయకత్వంపై ప్రజాపంథా నాయకత్వం దగ్గరుండి దాడి చేసి కొట్టించారని తెలిపారు. రాయల చంద్రశేఖర్ నాయకత్వంలో పోలీస్‌స్టేషన్లో తప్పుడు కేసులు పెట్టించారని తెలిపారు. దొంగే దొంగ అన్న చందంగా మేమే వారిపై దాడులు చేసినట్లుగా మధు, బండారి ఐలయ్య, తుపాకుల నాగేశ్వంరావులపై కేసులు పెట్టారని వివరించారు. కార్యాలయాల కోసం బౌతిక దాడులకు పాల్పడం మంచిది కాదని, చర్చల ద్వారా పరిష్కరించుకుందామని మధు తెలిపారు. ఒకటి ఉంటే ఒకరు కింద, మరొకరు పైన, రెండు ఉంటే చెరొకటి పంచుకుందామని తలెఇపారు. ఇప్పటికైనా ప్రజాపంథా నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు. విలేకరుల సమావేశంలో కందగట్ల సురేందర్, తుపాకుల నాగేశ్వరరావు, నర్సింహారావు, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి ప్రతిష్టలో పాల్గొన్న ఎంఎల్ఎ

*కొండమల్లేపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త*
నేరేడుకొమ్ము మండలం కేతేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవం కార్యక్రమానికి దేవరకొండ శాసనసభ్యులు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ దైవ చింతన కలిగి ఉండాలని ఆయన అన్నారు. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఎంఎల్ఎ రవీంద్ర కుమార్‌ని సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి బాణావత్ పద్మహన్మానాయక్, జడ్‌పిటిసి బాలు నాయక్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లోకసాని తిరపతయ్య, పిఎసిఎస్ ఛైర్మన్ ముక్కమల్ల బాలయ్య, వైస్ ఎంపిపి ఆరెకంటి ముత్యాలమ్మరాములు, బిఆర్ఎస్ దేవరకొండ మండల అధ్యక్షులు టివిఎన్ రెడ్డి, సర్పంచ్ రాజు, మండల ప్రధాన కార్యదర్శి కేతావత్ రవీందర్ పల్స బాలమణివెంకటయ్య, వంకూనవత్, బిక్కు నాయక్, బషీర్, నగేష్, మకటలాల్, పాల్గొన్నారు.




# ప్రజాభిప్రాయ సేకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి : జీఎం



*ఇల్లెందు, ప్రభాతవార్త :*
సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జీఎం కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు వివిధ గనులు, విభాగాల అధిపతులతో సమావేశం నిర్వహించారు. జీఎం మాట్లాడుతూ జేకే ఉపరితలగని విస్తరణ పనులలో భాగంగా ఈనెల 26న 24 ఏరియా గ్రౌండ్‌లో నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులు తమకు కేటాయించిన పనులను జాప్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలని, ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చే ప్రజలకుఅన్ని సదుపాయాలను ఏర్పాటుచేయాలనితెలిపారు. కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం మల్లారపు మల్లయ్య, ఏరియా రక్షణాధి కారి పంజాల శ్రీనివాసు, ఏరియా ఇంజనీరు జి.ప్రభాకర్‌రావు, ఏజీఎం ఐఈడి ఎం.గిరిధరరావు, ప్రాజెక్టు అధికారులు బి.వెంకటేశ్వర్లు, ప్రహ్లాద్, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీజీఎం ఫైనాన్స్ రామచంద్ర, డీజీఎం వర్క్‌షాప్ శేఖర్‌బాబు, ఎస్ఈ సవిల్ డాక్టర్ ఆదినారాయణ, ఇతర అధికారులు ధనుంజయరెడ్డి, బాలాజీనాయుడు, శివవీరకుమార్, పాల్గొన్నారు.

# ఎస్సీ లైజనింగ్ అధికారిగా కన్నూరి ఎన్నిక



*ఇల్లెందు, ప్రభాతవార్త :*
సింగరేణి ఇల్లెందు ఏరియా ఎస్‌సీ లైజనింగ్ ఆఫీసర్‌గా ఏరియాలోని జేకే ఉపరితలగనిలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్‌గా విధులు నిర్వహించే కన్నూరి శ్రీనివాస్‌రావు ఎంపికైనట్లు యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తర్వులను జీఎం ఎం.షాలేమురాజు ఆదివారం అందజేశారు. లైజనింగ్ ఆఫీసర్‌గా నియమితులైన శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ సింగరేణిలో ఆర్వోఆర్ అమలు, రోస్టర్ పాయింట్ల వెరిఫికేషన్, అధికారుల కార్మికుల పదోన్నతులకై కృషి చేస్తానని తెలిపారు. వివిధ విభాగాలలో, ఏరియా గనులలో బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ కొరకు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. తన ఎంపికకు కృషి చేసిన యాజమాన్యానికి ఎస్‌సీ అసోసియేషన్ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏరియా రక్షణాధికారి పంజాల శ్రీనివాసు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావులు పాల్గొన్నారు.

# అత్యంత భక్తి శ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు



*ఇల్లెందు, ప్రభాతవార్త :*
ఇల్లెందులోని సీఎస్ఐ చర్చిలో ఆదివారం తెల్లవారుజామున ఈస్టర్ పండుగ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఏసుక్రీస్తు మరణించి మూడో రోజున తిరిగి లేచిన రోజును ఈ స్టర్ అంటారు. గత 40 రోజుల నుంచి చేస్తున్న ఉపవాసాలను కూడా ఈస్టర్ రోజు వదులుతారు. ఇల్లెందు సీఎస్ఐ చర్చి ఫాస్టర్ ప్రాంక్లిన్ మాట్లాడుతూ క్రైస్తవులు కిస్మస్ పండుగ ఎంత గొప్పగా చేసుకుంటారో అదే రీతిలో ఈస్టర్ పండుగను కూడా జరుపు కుంటారని తెలిపారు చర్చిని పూలతో అలంకరించి ప్రత్యేక పార్థనలు గీతాలాపనలతో జరుపుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో సంఘస్తులు, మహిళలు, యువకులు పాల్గొన్నట్లు తెలిపారు. మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యుడు మడత వెంకట్‌గౌడ్ క్రైస్తవులకు ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈస్టర్ పండుగను పురస్కరించుకొని క్రైస్తవ సోదరులకు వెంకట్‌గౌడ్ అల్పాహార విందును ఏర్పాటు చేశారు.

# కామేపల్లిలో వైభవంగా ఈస్టర్‌డే వేడుకలు

**కామేపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** కామేపల్లి మండలంలో క్రైస్తవ సోదరులు ఈస్టర్‌డే వేడుకలను ఆదివారం అత్యంత భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సవాలతో నిర్వహించారు. లోకరక్షకుడైన ఏసుక్రీస్తు ప్రపంచ మానవాళి పాపవిమోచనకై తన 33వ ఏటా శిలువపై సజీవ మరణం పొంది మూడవ రోజు తిరిగి లేవడంను పురస్కరించుకొని వేడుకలను కన్నులపండుగగా జరుపుకున్నారు. వేడుకలను పురస్కరించుకొని చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. క్రీస్తు పునరుతానం సందర్భంగా రూపొందించిన గీతాలను ఆలపించారు. ప్రధాన కార్యక్రమం కామేపల్లి ఆర్‌సిఎం చర్చి, పరిశుద్ధ పౌలు దేవాలయం, కొత్తలింగాల బాలయేసు మందిరం, గోపాలపురం నిరీక్షణ మందిరం, కల్వరి గ్రేస్ మినిస్ట్రీస్ లలో జరిగింది. ప్రత్యేక ప్రార్ధనలకు హాజరైన క్రైస్తవ సోదరులకు ఈస్టర్‌డే విశిష్టతను విచారణ గురువులు రెవ రెండ్ కనపర్తి ప్రకాష్, మ్యారియో, ఫాస్టేట్ చైర్మెన్ ప్రతాప్, పాస్టర్ జెల్లా దేవమణి, మేరీ లు వివరించి క్రీస్తు సందేశంను ఇచ్చారు. జీసస్ సందేశానికి అనుగుణంగా క్రమశిక్షణతో మెలిగి ఆదర్శంగా



జీవించాలని ఆకాంక్షించారు. అదే విధంగా మండల వ్యాప్తంగా వివిధ చర్చిలలో ఈస్టర్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాస్టర్లు ఎన్నమాల శ్యాంసుందర్, ఎస్. యోహన్, డి. ప్రభుదాస్, కొత్తగట్టు ఏలిషా శ్రీనివాస్, జాన్‌సన్, డి. సుందరం, సంఘపెద్దలు పగిడిపల్లి ప్రభాకర్, అంతోటి అచ్చయ్య, చిప్పలపల్లి పుల్లయ్య, శీలపాక వెంకటయ్య, శేషయ్య, పంతులు శీలపాక వీరభద్రం, బుట్టి ప్రభాకర్, చిప్పలపల్లి మార్కు, చిలుముల ఆ న ం ద ా వ ు , చి ప ్ప ల ప ల్లి మంగతాయి, అలివేలు, బుట్టి ప్రమీల, మాగంటి నా గ వ ు ణి , బి. క ్ష ం , ఇ ల వ ర్తి రాంబాబు, నిరోషా, మాగంటి సందీప్, చిప్పలపల్లి



కీర్తి, శీలపాక సునీత, మాధవి, చిలుముల ఉపేంద్రమ్మ, రీనా, రమేష్, వై. శాంతయ్య, ఎ. నిర్మ, ( పియాంక, శీలపాక మహేష్, కురం రాంబాయి, వై. సుశీల, డానియేల్, బియ్యని జీ వ ం త ్నం , ద ో వ ు ల బాలశౌరి, వై. జ్ఞానమ్మ. వై. చల్లమయ్య, తిప్పారపు స ం తో ష్ , స ా క ల కుమారి, ముత్తమ్మ, కాటయ్య, నాగేశ్వరావు, స్వరూప , చిట్టి, బన్ని తదితరులు పాల్గొన్నారు. కాగా ఈస్టర్‌డే వేడుకలను పురస్కరించుకొని పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వాంచారు. క్రైస్తవ సోదరులకు, పేదలకు పండ్లు, స్వీట్లను కూడా పంపిణీ చేశారు.




## ఘనంగా లక్ష్మిగణపతి ఆలయ వార్షికోత్సవం





**అశ్వారావుపేట టౌన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** స్థానిక బస్టాండ్ సెంటర్‌లో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మిగణపతి ఆలయ 14వ వార్షికోత్సవంను ఆలయ కమిటీ ఆదివారం ఘనంగా జరిపింది. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అలంకరణలు చేశారు. 108 ఉండ్రాలతో ప్రత్యేక పూజ, గరిక పూజ, పంచామృతాలతో అభిషేకాలు జరిపారు. అదే విధంగా స్థానిక వ్యాపారి శీమకుర్తి జితేంద్ర దంపతులచే లక్ష్మిగణపతి హోమాన్ని వేదపండితులు, పురోహితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు చల్లపల్లి ప్రసాద్ శర్మ, భరద్వాజ్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రామాలయం వద్ద అన్నదానం



**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** శ్రీరామ నవమి పురష్కరించుకొని మండల పరిధిలోని గుర్రాలచెరువు గ్రామంలో గల శ్రీ కోదండరామాలయంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన దాదాపు 500ల మంది భక్తులు పాల్గొని ప్రసాదాలను స్వీకరించారు. సాయంత్రం ఉత్సవ విగ్రహాల ఊరేగింపును మేళ తాళాలు, డప్పు వాయిద్యాలు మద్య గ్రామ వీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## గొత్తికోయలకు వంట సామగ్రి పంపిణీ



**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** అశ్వారావుపేట పోలీస్ శాఖ ఆద్వర్యంలో మండలంలోని రేగడిగుంపు, జిల్లేరుపాక గ్రామాలకు చెందిన గొత్తికోయల కుటుంబాల వారికి వంట సామగ్రి, సోలార్ లైట్‌లను పంపిణీ చేశారు. ఆదివారం రెండు గ్రామాలను స్థానిక సిఐ బి బాలకృష్ణ, ఎస్ఐ రాజేష్ కుమార్‌ల ఆధ్వర్యంలో సందర్శించి గొత్తికోయలకు ఉపయోగ పడే విధంగా వంట సామగ్రి, సోలార్ దీపాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మహారాష్ట కూలీలకు దుస్తులు పంపిణీ

**కామేపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఈస్టర్ డే పండుగను పురస్కరించుకుని షాలోమ్ చర్చిలో వాక్యం బోధించి మహారాష్ట్ర వలస కూలీలకు ఆదివారం దుస్తులు పంపిణీ చేశారు. జీసస్ సందేశానికి అనుగుణంగా నడుచుకోవాలని, సత్‌ప్రవర్తనతో మెలగాలని కోరారు.

## పేటలో రేగా జన్మదిన వేడుకలు



**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు జన్మదిన వేడుకలను ఆదివారం అశ్వారావుపేటలో ఘనంగా నిర్వహించారు. ఈ సంధ్బంగా ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదేశాల మేరకు స్థానిక ప్రభుత్వ వైద్యశాల వద్ద రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కాగా పలువురు పాల్గొని రక్తదానం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, నారం రాజశేఖర్, సత్యవరపు సంపూర్ణ, యుఎస్ ప్రకాషరావు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ప్రజాపోరుయాత్ర పోస్టర్ ఆవిష్కరణ




**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** బిజెపి కు హటావ్ దేశ్‌కో బచావోలో భాగంగా ఈనెల 14వ తేదీ నుండి మే 14వ తేదీ వరకూ నిర్వహించ తలపెట్టిన సిపిఐ ప్రజాపోరుయాత్ర వాల్ పోస్టర్‌ను ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు సయ్యద్ సలీమ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరశిస్తూ నిర్వహించతలపెట్టిన ప్రజా పోరుయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సమితి నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థి సంఘమే రాజకీయ పార్టీలకు పునాది

### టిపిసిసి ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి



**కామేపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** దేశంలో రాజకీయ పార్టీలతోపాటు విద్యార్థి సంఘాలు కూడా బలపడి ఉన్నాయని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి అన్నారు. కామేపల్లి మండలం పాత లింగాల గ్రామంలో ఎన్ఎస్‌యుఐ 53వ, ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ నేతృత్వంలో 1971 ఏప్రిల్ 9న నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియాను కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా విద్యార్థి సంఘం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్ఎస్‌యుఐలో పనిచేసినటువంటి అనేక మంది విద్యార్థులు రాజకీయ వ్యవస్థలు పునాదులు వేసుకుని మేధావులుగా తయారై పరిపాలన వ్యవస్థను ముందుకు తీసుకెళ్తూ రాజకీయ మేధావులుగా తయారైయ్యారని ఎన్ఎస్‌యుఐ చరిత్ర గురించి చెప్పారు. మంచి నాయకుడిగా తయారు కావాలంటే విద్యార్థి సంఘంలో పనిచేస్తే అవగాహన ఉంటుందని ప్రజల్లో మంచి మనిషిగా ముందుకు సాగవచ్చని కోరారు. ప్రస్తుతం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నటువంటి బీజేపీ అంత మొందించే ప్రక్రియ ప్రారంభించాలని విద్యార్థులను కోరారు. ప్రస్తుతం భారతదేశంలో పరిపాలన వ్యవస్థ అంతా అంధకారాన్ని చూస్తూ ప్రశ్నించే గొంతుకను అణచివేయాలని చూస్తుందని పాసింజం నులిచివేసే దిశగా కాంగ్రెస్‌ను అధికారంలో తీసుకువచ్చి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ముక్తి సాంబశివరావు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా రమేష్, యువజన నాయకులు లావుడ్యా వినోద్, నాయకులు విశ్వనాథం, విద్యార్థి సంఘ నాయకులు పొక్కిళ్ళ రాజు, రామళ్ళ ధనుష్, రావూరి నాగరాజు, చరణ్, బన్నీ, పాషా, గుగులోతు రవి

## ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**కామేపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** వైఎస్ఆర్ టీపీ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కామేపల్లిలో ఆదివారం ప్రభుత్వం దిష్టిబొమ్మను పార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు బానోత్ సుజాత మంగీలాల్ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల పిలుపు మేరకు రాష్ట్ర పార్టీ కార్యచరణలో భాగంగా సేవ్ తెలంగాణ పేరుతో దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. తొలుత దిష్టిబొమ్మతో ప్రదర్శన నిర్వహించి బస్టాండ్ సెంటర్‌లో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సుజాత మంగీలాల్ మాట్లాడుతూ తెలంగాణలో కేసీఆర్ హయాంలో నియంత పాలన సాగుతుందని ఆరోపించారు. పేపర్ల లీకులతో విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడు తుందని ఆరోపించారు. అన్ని రంగాల్లో వైఫల్యం చెందిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని పారదోలి అభివృద్ధి, సంక్షేమం కొరకు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీకి ప్రజలు ఎన్నికల్లో పట్టం కట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# గురవమ్మ ఆలయాన్ని సందర్శించిన పొంగులేటి





**కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 9**

సింగరేణి మండలం పేరుపల్లిలో గల గురవమ్మ దేవాలయాన్ని ఆదివారం జాతర సందర్భంగా మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మాజీ ఎంపితోపాటు నియోజకవర్గ పొంగులేటి అభ్యర్ధి బానోతు విజయబాయి, కొత్తగూడెం జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్‌లకు గురవమ్మ గుడి చైర్మన్ పుటా ్ట నాగేశ్వరరావు ఘన స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు మహిళలు పొంగులేటికి నుదుట తిలకం దిద్ది మంగళహారతులతో సా ్వగతం పలికారు. జాతరకు వస్తున్న సమాచారం తెలుసుకున్న అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి బాణాసంచా కాలుస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు స్థానికులు మాట్లాడాల్సిందిగా విజ్ఞప్తి చేసినా అమ్మవారికి దర్శనానికి వచ్చానని అందరికి అమ్మవారి ఆశీస్సులు లభించాలని కోరుకున్నానని తెలుపుతూ గుడి వద్ద రాజకీయాలు మాట్లాడవద్దని సున్నితంగా చెప్పార. ఎ ండ వేడిని సైతం లెక్కచేయకుండా అబిమానులు గంటల కొద్ది ఎదురుచూసారు. త్వరలోనే మీ ప్రాంతానికి వచ్చి మీ ఆశీస్సులు తీసుకుంటానని పొంగులేటి అభివాదం తెలిపారు ఈ కార్యక్రమంలో పొంగులేటి వర్గీయులు మండెపూడి సత్యనారాయణ, మేకల మల్లిబాబు యాదవ్, ఇమ్మడి తిరుపతిరావు, గుగులోతు శ్రీనునాయక్, మాదారం సర ్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్, మల్లేష్, మజీద్‌పాషా, ఎండి హనీఫ్, సైదులు, ఈశ్వరీ నందరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# అగ్రిగోల్డ్ బాధితుల సమస్యను కెసిఆర్ దృష్టికి తీసుకెళతాము

## సిపిఐ, సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శులు కూనంనేని సాంబశివరావు, తమ్మినేని వీరభద్రం

**వైరా, ఏప్రిల్09,ప్రభాతవార్త:**

అగ్రిగోల్డ్ బాధితుల సమస్యను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరగడానికి కృషి చేస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హామీ ఇచ్చారు. ఆదివారం తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర నాయకులు సిపిఐ, సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శులు కూనంనేని సాంబశివరావు, తమ్మినేని వీరభద్రంలను హైదరాబాద్, నాంపల్లిలోని ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లాలని, తెలంగాణ రాష్ట్రంలోని అగ్రిగోల్డ్ సంస్థ ఆస్తులను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకొని అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించడానికి ప్రయత్నం చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా



తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్.బాలమల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ బాధితులు 5లక్షల మంది ఉన్నారని, తెలంగాణ రాష్ట్రంలోని అగ్రిగోల్డ్ సంస్థ ఆస్తుల విలువ సుమారుగా రూ.1000కోట్లు ఉంటుందని, అగ్రిగోల్డ్ బాధితులకు చెల్లించాల్సింది కేవలం రూ.500కోట్ల రూపాయలు మాత్రమేనని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అగ్రిగోల్డ్ సంస్థ ఆస్తులను స్వాధీనం చేసుకొని బాధితులకు డబ్బులు చెల్లిస్తుందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా అగ్రిగోల్డ్ సంస్థ ఆస్తులను స్వాధీనం చేసుకొని బాధితులకు న్యాయం చేయడానికి కృషి చేయాలని, అగ్రిగోల్డ్ సమస్యను ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లాలని, కూనంనేని సాంబశివరావు, తమ్మినేని వీరభద్రంలను విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు,తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ అగ్రిగోల్నడ బాధితుల సమస్యను ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర అద్యక్షులు ఎన్.బాలమల్లేష్, ఉపాధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు నల్లబోలు సునీత, సిపిఐ నాయకులు ఎర్రా బాబు, సంజీవరెడ్డి, రమ, వెంపటి కుముద, వెంపటి అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

# మజీద్‌కు, గుడికి, పొంగులేటి విరాళం అందజేత

**కామేపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలంలో ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన ప్రధాన అనుచర వర్గం నాయకులు భద్రాద్రి జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్‌తో వివిధ గ్రామాలలోని బాధితులను ఆదివారం పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. పండితాపుంర గ్రామంలో ఇటీవల శ్రీరామనవమి రోజు జరిగిన రాళ్ళదాడిలో గాయ పడిన మొగిలి శ్రీను, బండి లక్ష్మి నర్సు కుటుంబాలను, ఇటీవల అనారోగ్యంతో మరణించిన మేకల మల్లికార్జునరావు,తొండల రామచంద్రు, రాయల నర్సయ్య కుటుంబాలను అనారోగ్యంతో బాధపడుతున్న బండి బేగయ్యకు, కెప్టెన్ బంజర గ్రామంలో గ్రామ ఉపసర్పంచ్ ఏపూరి చిన్న రామనర్సయ్యను,కామేపల్లిలో దొడ్డిగర్ల వెంకయ్య కుటుంబాలను పరామర్శించి వారికి అండగా నేనుంటానని భరోసా కల్పించి ఎప్పుడు ఏలాంటి సహాయం కావాలన్నా నా దగ్గరకు మీ సమస్యను





తీసుకురావచ్చని భరోసా కల్పించి ఆర్థిక సహాయం చేశారు. కామేపల్లిలో కొత్రతండాలోని ఆంజనేయస్వామి గుడి నిర్మాణానికి రూ.25 వేలు, కెప్టెన్ బంజరలోని మజీద్ నిర్మాణానికి రూ.20వేలు, గోవింద్రాల గ్రామంలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి రూ.10వేలు విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ నాయకులు షేక్ ఫత్తే మహమ్మద్, మత్స్య సహ కార సంఘం అధ్యక్షులు మేకల మల్లికార్జునరావ్, మాజీ సర్పంచ్ బానోత్ నర్సింహనాయక్, మాజీ ఉప సర్పంచ్ దరావత్ లాలునాయక్, మేకపోతుల మహేష్, బండి ఉపేందర్, దొడ్డిగర్ల సుందరం, కిలారి కృష్ణయ్య, షేక్ నాగులమీరా, గుర్రం సత్యనారాయణ, ముత్తిబోయిన రామ్మూర్తి, బత్తుల రాంబాబు, చల్ల రామకృష్ణ, అనంతుల శ్రీను, బండి ఎల్లయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాడిబండ్ల ప్రసాద్, ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, గుంటుపల్లి వెంకట్రావు, దొడ్డ నాగేశ్వరరావు, దొడ్డ వేణు, దొడ్డ వెంకన్న, బొమ్మగాని పిచ్చయ్య, దేరంగుల తిరుపయ్య, తుకక బిక్షం, రాయల నాగశంకర్ పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను తమ పిల్లలను కలవనివ్వని ప్రిన్సిపాల్

**కొండమల్లేపలి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

కొండమల్లేపల్లి మహాత్మా జ్యోతిబాపూలే సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు రెండవ ఆదివారం కావడంతో తమ పిల్లలను చూసేందుకు గేటు బయిట ఎండలో పడికాపులు కాసారు. తమ పిల్లల్ని చూడటానికి గేటు దగ్గర తీవ్రమైన ఎండలో నిలబడి గేటు తీయమని అక్కడ ఉన్న వాచ్‌మెన్‌ని కోరగా తీయవద్దని అక్కడ ఉన్న ప్రిన్సిపాల్ చెప్పాడని అలాగే మీ పిల్లల్ని వచ్చే ఆదివారం రావాలని ఈరోజు చూడటం కుదరదని తేల్చి చెప్పడంతో పిల్లలకు తెచ్చిన ఆహారాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు మిగిలిన ఆహారాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు తిని మిగిలిన ఆహారాన్ని పడేశారు.




## కళ్యాణ వేడుకకు హాజరైన ఎంఎల్ఏ



**కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 9**

సింగరేణి మండలం పేరుపల్లిలో 3రోజులుగా కొనసాగుతున్న గురవమ్మ తల్లి జాతరలో భాగంగా గురవమ్మ తల్లి, సర్వారెడ్డిల కళ్యాణవేడుకకు వైరా ఎంఎల్ఏ లావుడ్యా రాములు నాయక్‌హాజరై పట్టు వస్త్రాలు అందజేసారు. మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్ దంపతులు పీటలపై కూర్చుని కళ్యాణ తంతును జరిపించారు అమ్మవారి కళ్యాణంకు రావడం ఎంతో ఆనందంగా ఉందని ప్రజలకు ఎంఎల్ఏ అభినందనలు తెలిపారు కళ్యాణోత్సవం అనంతరం ఆలయ కమిటి ఆధ్వర్యంలో బారీగా ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, ఆలయ చైర్మన్ పుట్టా నాగేశ్వరరావు, సర్పంచ్ అజ్మీర నాగేశ్వరరావు, అడ్డగొడ అయిలయ్య అజ్మీర వీరన్న, నరేష్‌నాయక్, రఘు, కోటి, కుమార్, వీరన్న (చక్రం) తదితరులు పాల్గొన్నారు. గురవమ్మ ఆలయ కమిటి చైర్మన్ పుట్టా నాగేశ్వరరావు, కమిటి సభ్యులు వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు.

## కొష్టాల గ్రామంలో ఈస్టర్ వేడుకలు



**వైరా, ఏప్రిల్09,ప్రభాతవార్త:**

వైరా మండల పరిధిలోని కొష్టాల గ్రామంలో వేంచేసి ఉన్న శిలువ గిరి పుణ్యక్షేత్రం నందు ఈస్టర్ వేడుకలను వేముల బాబురావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శిలువ గిరి పుణ్యక్షేత్రం గుట్ట నందు ప్రత్యేక ప్రార్ధనలను ఫాస్టర్ రక్షిత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫాస్టర్ మాట్లాడుతూ యేసుక్రీస్తు ఈ లోకాన్ని పాపులను రక్షించుటకై మూడో నాడు పునరుత్థానమయ్యారని అన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూతకాని శ్రీకాంత్, వేముల రత్నాకర్, వేముల రమేష్, సురేష్, రాజా, విక్కీ, బద్రి తదితరులు పాల్గొన్నారు.

## పండితాపురంలో పొంగులేటి పర్యటన

**కామేపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**

మాజీ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించారు.ఇటీవల మృతి చెందిన రాయల నర్సయ్య, తొండల రామచంద్రు కుటుంబాలతో పాటు శ్రీరామనవమి సందర్భంగా జరిగిన ఘర్షణలో గాయపడిన మొగిలి శ్రీను, బండి లక్ష్మి నర్సులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందించారు.ఆ కుటుంబాలతో మాట్లాడుతూ.... తాను అండగా ఉంటానని ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని కోరారు.అనంతరం రామాలయ నిర్మాణాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, బానోత్ నర్సింహనాయక్, షేక్ ఫత్తేఅహ్మద్, మేకపోతుల మహేష్, ు మేకల మల్లికార్జున్‌రావు, గుంటుపల్లి వెంకట్రావు, పాటిబండ్ల ప్రసాద్, ఎ భూక్యా నాగేంద్రబాబు నాయక్, యువజన నాయకులు బదావత్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి ముమ్మరంగా ఏర్పాట్లు

- సభావేధిక స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సండ్ర -ఇంటింటికీ వెళ్లి ఆహ్వాన పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే, చైర్మన్

సత్తుపల్లి, ఏప్రిల్ 09, ప్రభాతవార్త: బీఆర్ఎస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకొని గ్రామ, పట్టణ స్థాయిలలో పార్టీ ఆత్మీయ సమ్మేళనాలను దిగ్విజయంగా నిర్వహిస్తుంది. సత్తుపల్లి నియోజకవర్గంలో సిఎం కేసీఆర్ పిలుపు మేరకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో మూడు ప్రాంతాలలో ఆత్మీయ సమ్మేళనాలు దిగ్విజయంగా నిర్వహించారు. నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో 11వ తేదీ మంగళవారం పెద్దఎత్తున తలపెట్టిన తుమ్మూరు రామారావు వీధిలో సభాస్థలంలో ముమ్మర ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. ఈ సమ్మేళనానికి దాదాపు 10 వేల మంది హాజరయ్యే విధంగా పార్టీ నేతలు, కార్యకర్తలు సన్నాహాలు చేస్తున్నారు. పెద్ద ఎత్తున పట్టణ స్థాయిలో నిర్వహించే ఈ ఆత్మీయ సమ్మేళన సభావేధిక ప్రదేశాన్ని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి రాష్ట్ర రవాణాశాఖ మాత్యులు పువ్వాడ అజయ్‌కుమార్, రాష్ట్ర సీనియర్ నాయులు, మాజి మంత్రి తుమ్మల నాగేశ్వరరావులతో పాటు ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, ప్రముఖ పారిశ్రామిక వేత్త, హెటిరోడ్రగ్ అధినేత, సాయిస్ఫూర్తి కళాశాల చైర్మన్, టిటిడి సభ్యులు, రాజ్యసభ్యులు బండి పార్థసారథిరెడ్డి, మరో రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఖమ్మం ఎమ్మెల్సీ తాత మధుసుధన్‌రావులతో పాలు పలువురు హాజరవనున్నారు. ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న ఈ సమ్మేళనానికి పార్టీ నేతలు, కార్యర్తలు పకడ్బంధీగా ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు.





**ఇంటింటికీ వెళ్లి ఆహ్వాన పత్రికలు అందజేస్తున్న ఎమ్మెల్యే, చైర్మన్ :**

పట్టణంలోని మంగళవారం తుమ్మూరు రామారావు వీధిలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి కుటుంబ సమేతంగా రావాలని సీఎం కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలను ముద్రించినటువంటి కర పత్రాలు, ఆహ్వాన పత్రికలను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ఆయన సతీమణి మాధవిలతో పాటు శని, ఆదివారంలతో ఇంటింటికీ కరపత్రాలు అందజేయడం జరిగింది. గతంలో ప్రజల కోసం ఏ ప్రభుత్వం అమలు చే యని పథకాలను తెలంగాణ ఏర్పడిన దగ్గరి నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్, సిఎం రిలీఫ్‌ఫండ్, రైతు బంధు, దళిత బంధు, రైతు భీమా, ఉచితవిద్యుత్, తదితర పథకాలను అందిస్తున్న దేశంలో ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని ముంద్రించిన కరపత్రాలను ఇంటింటికీ ఎమ్మెల్యే సండ్ర అందజేస్తూ సమ్మేళనానికి రండి అని ఆహ్వానించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంట్లో ఏదో ఒక పథకం కుటుంబానికి అందుతుందని, ప్రజల కోసం పనిచేసే ఈ ప్రభుత్వాన్ని సమ్మేళనానికి అధిక సంఖ్యలో హాజరై సిఎం కేసీఆర్‌ను ఆశీర్వదించాలని కోరారు. పట్టణంలో 1,3,4,8,10 13,15,18, 21,22,23 వార్డులో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ మరియు సతీమణి మాధురి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఆత్మ చైర్మన్ వనమా వాసు, డిసిసిబిడైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎస్‌కె. రఫీ, మల్లూరు అంకం రాజు, మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవన్ ఆహ్వాన పత్రికలు అందజేశారు. వీరితో పాటు ఎవార్డు కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్, వీరపనేని రాధిక బాబి, మేకల భవాని, మల్లూరు పద్మావతి, రూతు క్రిస్టియాన, విజయ నిర్మల, షేక్. చాంద్‌పాషా, గ్రాండ్ మౌలాలీ అనీల్ తదితర కౌ న్సిలర్లతో కార్యకర్తలు పాల్గొన్నారు.

# 12న జరిగే ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

**బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి: సండ్ర**

పెనుబల్లి, ఏప్రిల్ 09, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో పెనుబల్లి మండలంలోని 17 గ్రామాలు ఒక యూనిట్‌గా మండాలపాడు గ్రామం అడవిమల్లెల క్రాస్ రోడ్డు నందు ఈ నెల 12న జరగనున్న ఆత్మీయ సమ్మేళనానికి ప్రతి ఒక్క బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త కుటుంబ సమేతంగా హాజరు కావాలని ఆహ్వాన పత్రికను, ముఖ్యమంత్రి కేసీఆర్ ఆత్మీయ సందేశం, గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కరపత్రాలను అందజేశారు. ఆదివారం ఎమ్మెల్యే సండ్ర పెనుబల్లి గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హైద్రాబాద్ వేదికగా నరేంద్ర మోడి తెలంగాణపై ఉన్న అక్కసును వెళ్ళగక్కే విధంగా మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తెలంగాణ ఏర్పడిన తరవాత కేంద్రంలో ఉన్న బిజెపి తెలంగాణ అభివృద్ధి కోసం ఏదైనా చేస్తానంటే అడ్డుకున్నది ఎవరో సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణ వచ్చిన తరువాత విభజన చట్టం, హామీలు ఏ మాత్రం ముందుకు తీసుకురాలేదన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, జట్పీటిసి చెక్కిలాల మోహన్‌రావు, ఎంపిపి లక్కినేని అలేఖ్య, స్థానిక సర్పంచ్ తేజావత్ తావూ నాయక్, నాయకులు కోటగిరి సుధాకర్‌బాబు, నీలాద్రి చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వర్‌రావు, ఎంపిటిసిలు లక్ష్మీకాంతం, వంగా యూస్సీగౌడ్, తేళ్ళూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ఇఫ్తార్ విందుకు హాజరైన మాజీ మంత్రి సంభాని



పెనుబల్లి, ఏప్రిల్ 09, ప్రభాతవార్త: మండల పరిధిలోని లంకపల్లి గ్రామంలో గల మస్జిద్ ప్రాంగణంలో రంజాన్ ఉపవాస దీక్షల్లో భాగంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆదివారం ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులు రంజాన్ మాసంలో నెల రోజుల పాటు కఠిన ఉపవాసదీక్షలు చేయడం అభినందనీయం అన్నారు. ఆత్మీయతకు, మత సామరస్యానికి అతీతంగా పండుగ చేసుకోవటం సంతోషంగా ఉందన్నారు. ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోదండ రామాలయంలో తుమ్మల ప్రత్యేక పూజలు



పెనుబల్లి, ఏప్రిల్ 09, ప్రభాతవార్త: మండల పరిధిలోని యడ్ల బంజర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయంలో ఆదివారం మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు తుమ్మలను పూర్ణకుంభంతో ఎదురేగి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోమరాజు సీతారామారావు, గోపిశెట్టి సుబ్బారావు, తోట రామారావు, యడ్ల సుబ్బారావు, జంపా వియన్నబాబు తదితరులు పాల్గొన్నారు.




## నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ



సత్తుపల్లి, ఏప్రిల్ 09, ప్రభాతవార్త: పవిత్ర రంజాన్ పర్వదిన మాసం పురస్కరించుకొని సత్తుపల్లి పట్టణంలోని జమాతే ఇస్లామి హింద్ శాఖవారి ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. పేద ప్రజానికానికి జమాతే ఇస్లామి హింద్ శాఖ నిత్యవసర సరుకులు పంపిణీ చేయడానికి ముందుకు వచ్చినటువంటి వారికి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావులు అభినందించారు. పేద ప్రజలకు పండుగ చేసుకోవడానికి నిత్యవసర సరుకులను పంపిణీ చేసే కార్యక్రమంలో మమ్ముల్ని భాగస్వామ్యులను చేసినందుకు చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఇమాతే ఇస్లాం హింద్‌శాఖ వారిని చైర్మన్ మహేష్, గ్రంథాలయ చైర్మన్ ఉమా మహేశ్వరరావులు అభినందించారు. ఈ నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమంలో దాదాపు 170 మంది నిరుపేదలకు నిత్యవసర సరులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ వనమా వాసు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎస్‌కె. రఫీ, జమా మసీద్ సదర్ ముక్రం, జమాతే ఇస్లమి హింద్ పట్టణ అధ్యక్షులు పఠాన ముస్సర్ ఖాన్, ఉపాధ్యక్షులు అమీరుద్దీన్, బాషా, జానీ, నజీర్, షరీఫ్, కిన్లే, బాషలు పాల్గొన్నారు.

## బుచ్చయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సండ్ర



పెనుబల్లి, ఏప్రిల్ 09, ప్రభాతవార్త: మండల పరిధిలోని బయ్యన్నగూడెం గ్రామానికి చెందిన కొల్లి బుచ్చయ్య ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని ఆదివారం సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా బుచ్చయ్య చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. వారి కుమారులను పరామర్శించి, ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, జట్పీటిసి చెక్కిలాల మోహన్‌రావు, సిడిసి చైర్మన్ ముక్కెర భూపాల్‌రెడ్డి, కోమటి ప్రసాద్, యలమర్తి శ్రీనివాసరావు, వంగా నిరంజన్, మరీదు చంద్రశేఖర్, మరకాల వెంకి, గ్రామశాఖ పోతురాజు సుమన్, భూక్య ప్రసాద్, గోదా చెన్నారావు, కోమటి వెంకటేశ్వర్‌రావు, కోమటి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

**దశ దిన కర్మకు హాజరైన ఎమ్మెల్యే సండ్ర..**

మండల పరిధిలోని పాత కారాయిగూడెం గ్రామానికి చెందిన చీకటి మురళి ఇటీవల మృతిచెందగా ఆదివారం జరిగిన మురళా దశదిన కార్యక్రమానికి ఎమ్మెల్యే సండ్ర హాజరై పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షులు కనగాల వెంకట్రావు, జట్పీటిసి చెక్కిలాల మోహన్‌రావు, చింతనిప్పు సత్యనారాయణ, లగడపాటి శ్రీనివాసరావు, గోదా చెన్నారావు, కోమటి ప్రసాద్, తిరుమలశెట్టి నాగదాసు, మందడపు అశోక్‌కుమార్, తాతారావు, ప్రకాష్, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జమలమ్మ మృతిపట్ల జట్పీటిసి సంతాపం

కల్లూరు, ఏప్రిల్ 09, ప్రభాతవార్త: పెద్దకోరుకొండి గ్రామానికి చెందిన వేల్పుల జమలమ్మ మృతిచెందగా ఆమె పార్థీవదేహాన్ని ఆదివారం జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్ సందర్శించి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఎంపిటిసి సభ్యులు జేష్ఠ వెంకటేశ్వర్‌రావు, తడికమళ్ళ ఏసోబు, వేల్పుల సుధాకర్, తోటపల్లి విష్ణు, కట్టా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో ముగిసిన శ్రీ గోవిందరాజస్వామి రథయాత్ర



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్: వరంగల్ తూర్పు నియోజకవర్గం 27వ డివిజన్‌లోని రాసిన ప్రసిద్ధిగాంచిన శ్రీభూనీలాదేవి సమేత గోవిందరాజస్వామి పెద్ద రథోత్సవం ఆదివారం చివరి రోజు శ్రీహనుమత్ చంద్రశేఖర్ స్వామి శివాలయం వద్ద గోవిందరాజ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు వరయోగులు శ్రీనివాసస్వామి, వరయోగుల లక్ష్మణస్వామి, శ్రీకాంత్ క్రాంతి స్వామి అర్చకుల బృందం నేతృత్వంలో బిందతీర్థం, డోలోత్సవం స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్‌కుమార్ ప్రత్యేక పూజల అనంతరం ముదిరాజ్ రథసారధి చింతాకుల సునీల్ ఆధ్వర్యంలో రథయాత్ర ముందుకు సాగింది. జంగం వారి వీధి, గుండ్రోళ్లవాడ బండి నారాయణ వీధి, ముదిరాజ్‌వాడ మీదుగా రథయాత్ర గర్భగుడి స్థానానికి సాయంత్రం 6గంటల వరకు చేరుకుంది. ఎప్పటిలాగే ఆదివారం ఆనవాయితీగా మహిళలు అధిక సంఖ్యలో మంగళహారతులతో స్వాగతం పలుకుతూ కోలాటం నృత్యాలు డప్పు వాయిద్యాలతో కోలాహలంగా పురవీధులలో ముందుకు సాగుతూ భక్తుల కొంగు బంగారమైన గోవిందుడు ఆశీర్వదిస్తూ అంగరంగ వైభవంగా కొనసాగింది. ఈ రథయాత్రలో స్థానిక ముదిరాజ్ పెద్దలు ఇప్ప ఆదినారాయణ పర్శశ్రీనివాస్, చెమ్మల రాజేందర్, బెల్లుకూరి రాజేందర్, గోపి చింతాకుల రాధాకృష్ణ, సాగర్, ఈశ్వర్, డిస్కో యాదగిరి, మాధవ్, వంశీ, పాపయ్య, రాజు, అశోక్, సత్యం, రాజేష్, నర్ర శివ, సంగినేని గోవిందు శివ అరుణ్, శ్రీనివాస్, వేణు, నరహరి, బాలు, కిరణ్, మహేష్, ఉమేష్, చింటు తదితరులు పాల్గొన్నారు.





# కుటుంబం ఉన్నవారికే బాధ్యత తెలుస్తుంది

- రాష్ట్రంలో కుటుంబ పాలన కాదు సమర్థపాలన
- తెలంగాణలో అన్నివర్గాలకు సముచితస్థానం
- రాష్ట్రంలో ఆర్యవైశ్యులకు దక్కిన అరుదైన గౌరవం
- వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి
- బీఆర్ఎస్ అందరి ప్రభుత్వం: మంత్రి సత్యవతిరాథోడ్
- పదవికి వన్నె తేవాలి: ఎంపి మాలోతు కవిత
- విధేయతకు పట్టం: ఎమ్మెల్యే రెడ్యానాయక్

మరిపెడ, ఏప్రిల్09, ప్రభాతవార్త

తెలంగాణలో కుటుంబ పాలన కాదు సమర్థవంతమైన పాలన నడుస్తుందని, నేడు కేసీఆర్ హయాంలో రాష్ట్రం అన్నిరంగాల్లో దూసుకెళ్తుందని, ప్రజాసంక్షేమ అభివృద్ధి పథకాలు అందిస్తూ ప్రజారంజక పాలన అందిస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్ అని వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి స్పష్టంచేశారు. భార్యపిల్లలు, వసుదైక కుటుంబం ఉన్నవారికి బంధాలు, బాంధవ్యాలు తెలుస్తాయని, ప్రజల కష్టసుఖాలు ఎరిగి వారి కష్టాలను తీరుస్తున్న ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. ఆదివారం మరిపెడ మండలకేంద్రంలోని ఒంటికొమ్ము లక్ష్మారెడ్డి ఫంక్షన్‌హాల్లో స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హాకా చైర్మన్ మచ్చ శ్రీనివాస్ ఆత్మీయ అభినందన సభ, జిల్లా ఆర్యవైశ్యుల ఆత్మీయసమ్మేళనానికి రాష్ట్ర స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్, మానుకోట ఎంపి మాలోతు కవిత, ఎమ్మెల్యే శంకర్‌నాయక్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రామసహాయం రంగారెడ్డి, జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.. మచ్చ శ్రీనివాస్ పట్టుదల గల మనిషి అని బుర్హాన్‌పురం సర్పంచ్ పదవి ఇస్తే ఆ గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దారన్నారు. ఆర్యవైశ్య సమాజం తనపై ఎంతో నమ్మకాన్ని పెట్టుకుందని వారి నమ్మకాన్ని నిలబెట్టాలన్నారు. ఆర్యవైశ్యులు నిజాయితీపరులని, తమవని తాము చేసుకుంటారని, ఇతరులకు చేతనైన సహాయం చేస్తారని, ఇది ఆర్యవైశ్యులందరికి వచ్చిన పదవి అని వారి ఆశీస్సులు వచ్చే ఎన్నికల్లో ఉండాలని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. ఇది ఆర్యవైశ్యులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన కానుక అని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపుకోసం ఆర్యవైశ్యులంతా కృషిచేయాలని మహబూబాబాద్ ఎంపి మాలోతు కవిత అన్నారు. అలాగే ఆర్థికంగా వెనుకబడిన ఆర్యవైశ్య కుటుంబాలను ఆదుకునేందుకు మచ్చ శ్రీనివాస్ ముందుండాలన్నారు. మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో ఎకరం స్థలం ఇప్పించే బాధ్యత నేను తీసుకుంటానని ఆర్యవైశ్యభవనం కట్టించేబాధ్యత మచ్చ శ్రీనివాస్ తీసుకోవాలని, చరిత్రలో గొప్పపేరు తెచ్చుకోవాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. అనంతరం హాకా చైర్మన్ మచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ.. మానాన్న నాకు తొలిగురువు అని ఉన్నంతలో సాటి మనిషికి సహాయం చేయాలని ఆయన నేర్పిన పాఠమే నన్ను ఇప్పటికీ ముందుండి నడిపిస్తుందన్నారు. నాకు సహకరించిన ఎవరిని జీవితంలో మరిచిపోలేదని, ఎన్నటికి మరిచిపోనని, ఊరికి సేవ చేయాలనే ఆలోచనతో మాత్రమే బుర్హాన్‌పురం సర్పంచ్‌గా ఉన్నానని అన్నారు. జిల్లాకేంద్రంలో ఎకరం స్థలం ఇస్తే ఆరునెలల్లోనే ఆర్యవైశ్య భవనం కట్టించే బాధ్యత పూర్తిగా నాదే అని మచ్చశ్రీనివాస్ అన్నారు. తనకు ఈ అవకాశం రావడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డిఎస్ రవిచంద్ర, జెడ్పి వైస్‌చైర్మన్ ఆంగోతు బిందు, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డి, మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ చాపల యాదగిరిరెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు రామసహాయం సత్యనారాయణరెడ్డి, ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, జెడ్పిటిసి తేజావత్ శారదరవీందర్‌నాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ సింధూరరవినాయక్, ఉప్పల నాగేశ్వర్‌రావు, మండల ఉపాధ్యక్షుడు నారెడ్డి సుదర్శన్‌రెడ్డి, బాలు, బండి వెంకట్‌రెడ్డి, తాళ్లపల్లి శ్రీనివాస్‌లతోపాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.





# రాష్ట్రస్థాయి క్రీడాకారుల ఎంపిక



భూపాలపల్లి, ఏప్రిల్09, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్రస్థాయికి క్రీడాకారులను ఎంపిక చేశారు. పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన ఎంపిక కార్యక్రమంలో అండర్ 20 సంవత్సరాల విభాగంలో అత్యంత ప్రతిభ కనబరచిన క్రీడాకారులను ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 15, 16 తేదీలలో హన్మకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన పోటీలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్‌కు చెందిన పంతకాని సమ్మయ్య, పోకుర్తి చిన్న రాజయ్య, పర్శ శ్రీనివాస్, జాగరి అజయ్, పుతల సమ్మయ్య, సారంగపాణి, ప్రసాద్, బెడిక రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి వైద్య శిబిరానికి అపూర్వ స్పందన





కోల్‌బెల్ట్, ఏప్రిల్09, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియా సింగరేణి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంకు అపూర్వ స్పందన లభించింది. జంగేడులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్వహించిన వైద్య శిబిరంను సింగరేణి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు ప్రారంభించారు. సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో కేటికే ఓసీపీ 2 ప్రభావిత గ్రామాలైన గడ్డిగానిపల్లి, ఆకుదారివాడ, కాసింపల్లి, వేశాలపల్లి, బాలాజీనగర్, ఫక్కీర్‌గడ్డ, కాకతీయకాలనీ, సుభాష్‌కాలనీ, గాంధీనగర్, రాంనగర్, శాంతినగర్‌కు చెందిన సుమారు 1200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం వెంకటయ్య, అధికారులు రామలింగం, జోతి, వెంకటరామిరెడ్డి, భిక్షమయ్య, డాక్టర్ పద్మజ, సత్యనారాయణ, శివకేశవరావు, శ్యాంప్రసాద్, క్రాంతికుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, కౌన్సిలర్లు ఆకుదారి మమత, సరళ, దాట్ల శ్రీనివాస్, మురళీధర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, యూనియన్ నాయకులు బడితెల సమయ్య, ఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కృతజ్ఞతలు..

కాటారం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలో మున్నూరు కాపు భవన నిర్మాణానికి ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు రూ.30లక్షల నిధులను మంజూరు చేసినట్లు మున్నూరు కాపు సంఘం మండల మాజీ అధ్యక్షుడు కొట్టె శ్రీశైలం, కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి కొట్టె శ్రీహరి ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు.

అదేవిధంగా కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల భక్తాంజనేయ స్వామి ఆలయ పునఃనిర్మాణానికి రూ.5లక్షల విరాళాన్ని అందజేసినట్లు వారు తెలిపారు. వారితో పాటు మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.

# భద్రాద్రికి పోటెత్తిన భక్తజనం

**-ఆదివారం రామయ్య ఆదాయం రూ.15,68,594లు**

**-కన్నులపండువగా రామయ్య కళ్యాణం**



**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. అనేక మంది భక్తులు ఉదయం శ్రీస్వామి వారి సన్నిధిలో సుప్రభాత సేవ, అంతరాలయంలో అర్చన, శ్రీస్వామి వారి మూలవరులకు సువర్ణ పుష్ప అష్టోత్తర శతనామార్చన, శ్రీస్వామి వారికి అంతరాలయ అభిషేకం, దేవస్థానం ఆవరణంలోని శ్రీఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద శ్రీరామ రక్షా పూజ, సాయంత్రం పవళింపు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా దేవస్థానం ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారిని భక్తులు దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా భక్తులందరూ కూడా శ్రీస్వామి వారిని కన్నులారా దర్శించుకునేందుకు దేవస్థాన అధికారులు, సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహించారు. శ్రీస్వామి వారి దర్శనానికై క్యూలైన్‌లలో ఉన్న భక్తులకు దేవస్థాన సిబ్బంది మంచినీటి సౌకర్యం కలిస్తూ ఎప్పటికప్పుడు మంచినీటి సరఫరా చేశారు. ఈ ఏర్పాట్లను కార్యనిర్వహణాధికారి (ఈవో) ఆర్.రమాదేవి పర్యవేక్షించారు.

**-ఆదివారం రామయ్య ఆదాయం రూ.15,68,594లు**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి ఆదివారం వచ్చిన భక్తుల ద్వారా సమకూరిన ఆదాయాన్ని దేవస్థాన అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు ఆదాయం వివరాలు వివరిస్తూ .. ప్రసాదాల ద్వారా రూ.2,56,675లు, అభిషేకములు, పూజలు, కళ్యాణాలు, కళ్యాణ కట్నాలు, టిక్కెట్స్ కౌంటర్ ద్వారా రూ.8,47,371లు, సత్రముల ద్వారా రూ.36,288లు, శాశ్వత పూజల ద్వారా రూ.30వేలు, శాశ్వత అన్నదానం ద్వారా రూ.1,13,325లు, కేశఖండన ద్వారా రూ.28,850, ప్రచార శాఖ ద్వారా రూ.7,640, లైసెన్స్‌ల ద్వారా రూ.30,వేలు, తలంబ్రాల ద్వారా రూ.89,940, స్పెషల్ లడ్డూల ద్వారా రూ.1,11,000, పర్ణశాల దేవాలయం టిక్కెట్ కౌంటర్‌ల ద్వారా రూ.17,505లు జమ అయ్యినట్లు తెలిపారు. వీటి మొత్తం రూ.15,68,594లు నమ అయ్యాయని వివరించారు. కాగా శ్రీస్వామి వారికి తలనీలాలు సమర్పించిన భక్తుల సంఖ్య 9,652లని పేర్కొన్నారు.

**-కన్నులపండువగా రామయ్య కళ్యాణం**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ



ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను చిత్రకూట మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



## సింగరేణిని ప్రాణాలు పణంగా పెట్టి కాపాడుకుంటాం

**-బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నాయకులు నామా నాగేశ్వరరావు**

**కొత్తగూడెం, ప్రభాతవార్త :**
తెలంగాణ అభివృద్ధిని చూసి ఓర్వలేక కక్ష సాధింపు చర్యలకు కేంద్ర ప్రభుత్వం పాల్పడోందని బీఆర్ఎస్ లోక్‌సభా పక్షా నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు పేర్కొన్నారు. కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో ఆదివారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో నామా నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వం ప్రతి విషయంలోను కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పట్ల వివక్ష ప్రదర్శిస్తుందోన అన్నారు. విభజ హామీలను అమలు చేయడం లేదని, రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. తెలంగాణ ప్రజలంతా సర్వం గమనిస్తూనే ఉన్నారని, రాబోయే కాలంలో ఆ పార్టీని తగిన గుణపాఠం చెబుతారని జోష్యం చెప్పారు. లాభాల్లో నడుస్తున్న సింగరేణికి కావాలనే ప్రైవేటు కంపెనీలకు అప్పజెప్పడానికి కేంద్రం కుట్ర పన్నిందని నామా నాగేశ్వరరావు మండిపడ్డారు. తెలంగాణకు గుండెకాయ లాంటి సింగరేణిని ఎట్టి పరిస్థితులలోను ప్రైవేటు పరం కానివ్వమని, అవసరమైతే ప్రాణాలు పణంగా పెట్టైనా కాపాడుకుంటామన్నారు. నష్టాల్లో ఉన్న గనులను పార్లమెంట్‌లో మెజార్టీ ఉంది కదా అని ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని, పదువులు, అధికారం, చివరికి మనం కూడా శాశ్వతం కాదని తెలిపారు. మంచిగా నడుస్తున్నటువంటి వైజాగ్ స్టీల్ ఫ్యాక్టరీ ప్రైవేటు పరం చేయాలని కుట్ర పన్నారని, బయ్యారంకుక్కు ఫ్యాక్టరీ నిర్మించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని నామా తెలిపారు. ఈ సమావేశంలో కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, భద్రాద్రికొత్తగూడెం జడ్పీవైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల్ల వెంకటేశ్వరరావు, కొత్తగూడెం మున్సిపల్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# అటవీ అనుమతులు లేక అడ్డంకులు

**-మూడు కిలోమీటర్ల మేర నిలిచిపోయిన రోడ్డు విస్తరణ పనులు**

**-ఆర్లగూడెం నుండి లచ్చిగూడెం గ్రామాల మధ్య నిలిచిపోయిన రహదారి పనులు**

**-అటవీ అనుమతుల కోసం గ్రామపంచాయతీల తీర్మానాలు**





**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండలంలోని ఏజెన్సీ గ్రామాలను కలుపుతూ నూతనంగా నిర్మిస్తున్న ములకపాడు టూ కొత్తపల్లి రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. సుమారు 20 కిలోమీటర్ల మేర రూ.20 కోట్ల ఎల్.డబ్ల్యూఈ నిధులతో ఆర్ అండ్ బీ శాఖ ఇటీవల రోడ్డు విస్తరణ పనులు చేపట్టింది. రెండు దశాబ్దాలుగా దుమ్ముగూడెం మండలంలోని ఏజెన్సీ వాసులు ఎదురుచూస్తున్న రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమయ్యి కొనసాగుతుండడంతో ఏజెన్సీ వాసుల్లో ఆనందాలు వెల్లు విరిసాయి. ఇదిలా ఉండగా ఈ రహదారి మధ్యలో ఉన్న గ్రామాలైన ఆర్లగూడెం నుండి లచ్చిగూడెం గ్రామం వరకు సుమారు 3 కిలోమీటర్ల అటవీ ప్రాంతం ఉండడంతో ఆ మూడు కిలోమీటర్ల రోడ్డు విస్తరణ పనులు నిలిచిపోయాయి. అటవీ అనుమతులు లేకపోవడంతో ఆ మూడు కిలోమీటర్లు రోడ్డు విస్తరణ పనులను అధికారులు నిలుపుదల చేసి లచ్చిగూడెం నుండి మరలా రోడ్డు విస్తరణ పనులను ప్రారంబించారు. దుమ్ముగూడెం మండలంలోని అనేక ఏజెన్సీ గ్రామాలను కలుపుతూ నిర్మిస్తున్న ఈ రహదారి నిర్మాణం, విస్తరణ పనులు చేపట్టడం వలన దుమ్ముగూడెం మండల కేంద్రానికి ఏజెన్సీలోని గ్రామాలకు రాకపోకలు సులభతరం అయ్యాయి. అలాగే ఈ రహదారి పూర్తిగా నిర్మాణం జరిగితే సరిహద్దున ఉన్న ఆంధ్రా, ఒడిస్సా, ఛత్తీస్‌ఘడ్



రాష్ట్రాల ప్రజలకు కూడా తెలంగాణ రాష్ట్రానికి వచ్చి వెళ్ళేందుకు సులభతరం అవుతుంది. నిత్యం అనేక మంది ఆంధ్రా, ఛత్తీస్‌ఘడ్ నుండి దుమ్ముగూడెం మండలం నుండి పర్ణశాలకు వచ్చి శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుని వెళ్తుంటారు. ఎన్నో సంవత్సరాలుగా ఏజెన్సీలో ఉన్న ప్రజల కల నెరవేరే దిశగా నిర్మాణ పనులు కొనసాగుతున్నప్పటికి మధ్యలో అటవీ ప్రాంతం ఉండడంతో అనుమతులు లేని కారణంగా మూడు కిలోమీటర్ల వరకు విస్తరణ పనులు నిలిచిపోయాయి.

**-అటవీ అనుమతుల కోసం ప్రయత్నాలు**

ఆర్లగూడెం టూ లచ్చిగూడెం గ్రామాల మధ్య అటవీ అనుమతులు లేని కారణంతో రోడ్డు విస్తరణ పనులు నిలిచిపోవడం వల్ల అటవీ అనుమతుల కోసం అధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఆయా గ్రామాలను కలుపుకుంటూ వెళ్తున్నా గ్రామపంచాయతీలలో అటవీ అనుమతుల కోసం తీర్మాణాలను కూడా గ్రామపంచాయతీ పాలకవర్గం చేసింది. మండల పరిధిలోని ఆర్లగూడెం, అడవి రామవరం, కొత్తపల్లి, తదితర గ్రామపంచాయతీలు రోడ్డు విస్తరణ పనులు కావాలని రహదారి సౌకర్యం మెరుగుపరచడానికి అటవీ అనుమతులు ఇవ్వాల్సిందిగా అటవీ శాఖ అధికారులను కోరుతూ పలు తీర్మాణాలు చేశారు. ఏది ఏమైనా ఏజెన్సీ వాసులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ములకపాడు టూ కొత్తపల్లి రోడ్డు విస్తరణ పనులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా కొనసాగించి ఏజెన్సీ గ్రామాల ప్రజలకు రహదారి సౌకర్యం మెరుగుపరచాలని ఆయా గ్రామస్తులు కోరుకుంటున్నారు.